# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, 25 మే, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ 27కు వాయిదా



**ఢిల్లీ:** ఢిల్లీ మద్యం విధానం రూపకల్పనలో జరిగిన అవకతవకలపై ఈడీ, సీబీఐలు నమోదుచేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ భారాస ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్లపై విచారణ సోమవారానికి(27వ తేదీకి) వాయిదా పడింది. శుక్రవారం ఈ కేసులపై విచారణ జరిపిన జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం సమయాభావం కారణంగా వాదనలను సోమవారానికి వాయిదా వేసింది. శుక్రవారం విచారణ సందర్భంగా కవిత తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌధరి వాదనలు వినిపిస్తూ.. ఆమె అరెస్టు విషయంలో దర్యాప్తు సంస్థలు రెండూ నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొన్నారు. ఈ అంశాన్ని సవాల్‌చేస్తూ ఆర్టికల్ 32 కింద తాము సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామని, ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానం ప్రతివాదులకు నోటీసులు జారీచేసి విచారణను జులైకి వాయిదా వేసిందని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు చెప్పిన మీదట – మిగతా 2వ పేజీలో

# మేడిగడ్డకు కొత్త సమస్యలు

### ఏడో బ్లాక్ ప్రాంతంలో భారీ బుంగ
### మరికొన్ని చిన్నచిన్నవి కూడా
### తాత్కాలిక మరమ్మతుల్లో వెలుగులోకి
### పూడ్చివేసిన ఇంజినీరింగ్ అధికారులు



**హైదరాబాద్, మహదేవపూర్:** మేడిగడ్డ బ్యారేజీకి తాత్కాలిక మరమ్మతుల్లో కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. దిగువ భాగాన గతంలో భారీ గొయ్యి ఏర్పడగా 25వేలకు పైగా ఇసుక బస్తాలతో పూడ్చివేశారు. తాజాగా ఏడో బ్లాక్ వద్ద ఆ ప్రాంతాన్నంతా శుభ్రం చేస్తుండగా మరో భారీ బుంగ, మరికొన్ని చిన్న చిన్నవి కనిపించగా పూడ్చివేశారు. మరోవైపు బ్యారేజీ నిర్మాణానికి ముందుగా జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ) అధికారులు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి ఇచ్చిన ఇన్వెస్టిగేషన్ నివేదిక అందుబాటులో లేదని తెలిసింది. 'అసలు జీఎస్ఐతో సర్వే చేయించారా లేదా అనే దానిపై కూడా స్పష్టత లేదు. కీలకమైన ఈ నివేదిక జీఎస్ఐ దగ్గర ఉంటే తీసుకొనే ప్రయత్నం చేస్తాం' అని నీటిపారుదల శాఖ వర్గాలు పేర్కొన్నాయి. వర్షాకాలంలోగా గేట్లన్నీ తెరిచి ఉంచాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ(ఎన్‌డీఎస్ఏ) సూచించగా, 8 గేట్లు పైకెత్తడం సమస్యగా మారినట్లు తెలుస్తోంది. పూర్తి స్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేపట్టిన తర్వాతనే ఎలాంటి సమస్యలున్నాయి, ఏం చేయాలనే దానిపై ఓ అంచనాకు రావడం సాధ్యమవుతుందని నీటిపారుదల శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

**20వ పియర్ ప్లాట్‌ఫాం ఎదుట....**

మేడిగడ్డ బ్యారేజీ తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా కుంగిన ఏడో బ్లాక్ వద్ద ఏరియా క్లియరెన్స్ పనులను చేపట్టారు. ఆ ప్రాంతంలో ఉన్న నీటిని పూర్తిగా తోడేయగా 20వ పియర్ ప్లాట్‌ఫాం ఎదుట పెద్ద బుంగ బయటపడింది. బుంగను ఇంజినీరింగ్ అధికారులు గుర్తించి శుక్రవారం సాయంత్రానికి పూడ్చేశారు. ఏడో బ్లాక్ ప్రదేశంలో పలు చోట్ల చిన్న బుంగలు ఏర్పడగా వాటిని కూడా పూడ్చేసినట్లు తెలిసింది. గతంలో బ్యారేజీకి దిగువన సీకెంట్ పైల్స్‌కు 20 మీటర్ల దూరంలో భారీ గొయ్యి బయటపడగా ఇసుక బస్తాలతో పూడ్చేశారు. అయితే ఇప్పుడు సీసీ బ్లాకులకు దగ్గరగా పెద్ద బుంగను గుర్తించారు. ఇన్వెస్టిగేషన్స్ పూర్తయితే కానీ వాటి తీవ్రత, ఏర్పడటానికి కారణం తెలియదని సంబంధిత వర్గాలు తెలిపాయి. 'బుంగలు పడటమంటే ఫాల్ట్‌జోన్ ఉన్నట్లుగా భావించాల్సి ఉంటుంది. పైన అంతా ఇసుక గట్టిగానే ఉండి మధ్యలో నీటి ప్రవాహం ఉండటం, బ్రీడ్ ఛానల్స్ ఏమైనా ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది' అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ పరీక్షలకు సంబంధించి ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన మధ్యంతర నివేదికలో కూడా పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఎన్‌డీఎస్ఏ మధ్యంతర నివేదికలో పేర్కొన్న ఐ.ఎస్.కోడ్‌లు నిర్మాణ సంస్థలతో చేసుకొన్న ఒప్పందాల్లో లేవని, దానివల్ల నిర్మాణ సమయంలో ఈ పరీక్షలు చేసి ఉండకపోవచ్చని కూడా ఇంజినీర్లు పేర్కొంటున్నారు.

### ఎనిమిది గేట్లు మినహా...

మేడిగడ్డ బ్యారేజీలో మొత్తం 85 గేట్లున్నాయి. వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ గేట్లన్నీ ఎత్తి ఉంచాలని ఎన్‌డీఎస్ఏ సూచించింది. ఇందులో భాగంగా ఒకటి నుంచి ఆరో బ్లాక్ వరకు, అలాగే ఎనిమిదో బ్లాక్‌లోను ఉన్న మొత్తం గేట్లు 74 పూర్తి స్థాయి నీటిమట్టం వరకు ఎత్తి ఉంచారు. దెబ్బతిన్న ఏడో బ్లాక్‌లో మొత్తంగా 11 గేట్లు ఉండగా ఎనిమిది గేట్లపై ప్రభావం ఉండడంతో అవి మూసి ఉన్నాయి. ఇందులో మిగిలిన వాటితో కూడా కలిపి మొత్తం 77 గేట్లు పైకెత్తారు. రెండు గేట్లను పూర్తిగా తొలగించాలి. ఆరు ఎత్తాల్సి ఉంది. ఇందులో ఒక గేటు 90 మీటర్ల వరకు మాత్రమే ఎత్తారు. మిగిలిన గేట్లన్నీ అలానే ఉన్నాయి. 16వ నంబరు గేటు ఎత్తే ప్రయత్నం చేయగా పగుళ్లు మరింత పెరగడంతో నిలిపివేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో మిగిలిన గేట్లను ఎత్తడం సమస్యగా మారే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఎత్తడానికి వీలు లేకుంటే ఈ గేట్లను కూడా తొలగించాలి. ఏడో బ్లాక్ ప్రాంతంలో షీట్ పైల్స్ పనులు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. బ్యారేజీ దిగువన సీసీ బ్లాక్ అమరిక పనులు ప్రారంభించారు. బోర్‌వెల్ డేటా కోసం డ్రిల్లింగ్ కూడా చేస్తున్నారు.




# హత్యలను రాజకీయాలకు ముడిపెడుతున్నారు..

### కేటీఆర్, ప్రవీణ్‌వి అర్థం లేని ఆరోపణలు: జూపల్లి
#### ముస్లిం రిజర్వేషన్లపై ప్రధాని మోదీ, షాల తప్పుడు ప్రచారం: షబ్బీర్
#### పాక్‌పై మెతక వైఖరే ఉంటే బంగ్లాదేశ్ ఏర్పడేదా?: నిరంజన్
#### తెలంగాణ ఇచ్చిన తల్లి హెూదాలోనే సోనియా వస్తారు: వీహెచ్

**హైదరాబాద్, మే 24:** హత్యారాజకీయాలకు పాల్పడుతోంది బీఆర్ఎస్సేనని.. వివాదాల కారణంగా జరిగిన హత్యలను రాజకీయాలకు ముడిపెడుతోందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్‌రెడ్డి హత్య కేసులో తన హస్తం ఉందంటూ వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ వివరాలు తెలియకుండా అలా ఎలా మాట్లాడతారని నిలదీశారు. 'శ్రీధర్ రెడ్డి హత్యకు రాజకీయాలకు సంబంధం లేదు. ఆ ప్రాంతంలో శ్రీధర్‌రెడ్డి వల్ల చాలా కుటుంబాలు బాధపడ్డాయి. ఆయన కుటుంబంలోనూ ఆస్తి తగాదాలున్నాయి. శ్రీధర్‌రెడ్డి హత్య ఘటనకు కారణాలేంటో తెలుసుకునేందుకు పూర్తి విచారణ చేయిస్తాం. కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏమాత్రం సంస్కారం లేకుండా నాపై అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు. మరోసారి తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం కేసు వేయాల్సి వస్తుంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, నన్ను బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేసినందుకే మిమ్మల్ని జనాలు బర్తరఫ్ చేశారు' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెసలో చేరిన నాటి నుంచి జూపల్లిని ఏదో ఒక విధంగా ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ నేతలు కుట్రలు – 2వ పేజీలో



# పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

### నిర్వహణ ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష



**హైదరాబాద్:** తెలంగాణ ఆవిర్భావ వేడుకలను వచ్చే నెల(జూన్) 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి తెలిపారు. ఆ రోజు సీఎం రేవంత్‌రెడ్డి గన్‌పార్క్‌ను సందర్శించి, తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారని ఆమె పేర్కొన్నారు. నిర్వహణ ఏర్పాట్లపై ఆమె శుక్రవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. వేడుకలను నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రముఖులకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాకపోకలకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసుశాఖకు సూచించారు. ప్రజలు ఎండకు గురికాకుండా షామియానాలు ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ శాఖను ఆదేశించారు. తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, సభా పరిసరాలు ఆకర్షణీయ అలంకరణలతో ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులకు, పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖకు సూచించారు. నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో డీజీపీ రవిగుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, ముఖ్య కార్యదర్శులు బి.వెంకటేశం, జితేందర్, కార్యదర్శులు క్రిస్టినా చోంగ్తూ, హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి, టీఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, సీడీఎంఏ దివ్య, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### సోనియాను ఆహ్వానించనున్న సీఎం

తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ముఖ్యఅతిథిగా సోనియాగాంధీని ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ నిమిత్తం సీఎం సహా కాంగ్రెస్ ముఖ్యనేతలు ఒకట్రెండు రోజుల్లో దిల్లీకి వెళ్లనున్నారు. ఇప్పటికే ఈ విషయంపై సోనియాగాంధీ అపాయింట్‌మెంట్ కోరారు.

# 'రేవంత్' కేసుపై అర్ధరాత్రి విచారణ!

### ఒంటిగంటకు హైకోర్టు వెకేషన్ బెంచ్ జడ్జి ముందుకు
### షా ఫేక్ వీడియోపై సీఎంకు వ్యతిరేకంగా
### నాంపల్లి కోర్టులో బీజేపీ రాష్ట్ర శాఖ ఫిర్యాదు
### స్వీకరించకుండా వాయిదా...
### సవాలు చేస్తూ అత్యవసర విచారణ కోసం హైకోర్టుకు
### అవసరం లేదని వెకేషన్ బెంచ్ వ్యాఖ్య
### జూన్ 4వ తేదీకి కేసు వాయిదా

**హైదరాబాద్, మే 24:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన ఓ ప్రైవేటు ఫిర్యాదును దిగువకోర్టు స్వీకరించకుండా వాయిదా వేయడాన్ని అత్యవసరంగా విచారించాలంటూ బీజేపీ రాష్ట్రశాఖ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు గురువారం అర్ధరాత్రి ఒంటిగంటకు విచారణ చేపట్టింది. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ అమిత్ షా చెబుతున్నట్లుగా ఓ ఫేక్ వీడియోను సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేశారంటూ బీజేపీ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి క్రిమినల్ కోర్టులో సీఆర్పీసీ సెక్షన్ 299, 300 ప్రకారం ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేశారు. దీనిని నాంపల్లి కోర్టు స్వీకరించకుండా వాయిదా వేయడంతో అత్యవసరంగా విచారణ చేపట్టేలా ఆదేశించాలని బీజేపీ రాష్ట్ర శాఖ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసింది. దిగువకోర్టు ఆదేశాలను కొట్టేయడంతోపాటు ప్రైవేట్ కంప్లైంట్‌ను విచారణకు స్వీకరించేలా ఆదేశించాలని కోరారు. దీన్ని హైకోర్టు గురువారం అర్ధరాత్రి ఒంటిగంటకు విచారణ చేపట్టింది. ఈ మేరకు వెకేషన్ బెంచ్ సీనియర్ జడ్జి జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి అర్ధరాత్రి ఒంటి గంటకు విచారణ నిర్వహించారు. సాధారణంగా వెకేషన్ కోర్టులో – 2వ పేజీలో



# రైతులను ముంచినందుకే మిమ్మల్ని ఓడించారు

### మీ పాలనలో రైతుబీమా ఎత్తేశారు
### రైతుబంధు పేరిట పథకాలకు తిలోదకాలు
### మీ తప్పులను సవరిస్తున్నాం
### నా మాటలు వక్రీకరిస్తున్నారు
### హరీశ్‌రావుపై తుమ్మల ఆగ్రహం

**హైదరాబాద్, మే 24:** పదేళ్ల పాలనలో రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నందునే ప్రజలు చిత్తుగా ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును ఉద్దేశించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు మొరుగుతున్నారని తాను అంటే, దానిని హరీశ్ వక్రీకరించి, రైతులను ఉద్దేశించి అన్నట్లుగా చెబుతున్నారని తుమ్మల తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ కూడా విడుదల చేయకుండా గత ప్రభుత్వం బకాయిలు పెడ్తే, ఇప్పుడు తాము వాటిని సరఫరా చేస్తున్నామని.. అయినప్పటికీ, బీఆర్ఎస్ నేతలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. పంటల బీమాను ఎత్తేసి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రైతుబంధు పేరిట అన్ని పథకాలకు తిలోదకాలు ఇచ్చారని విమర్శించారు. మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేయకుండా, కేంద్ర ప్రభుత్వ నిధులు రాకుండా చేసి రైతుల ఉసురు పోసుకున్నారని.. అందుకే ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పారని మంత్రి తుమ్మల విమర్శించారు. పోయినసారి కంటే 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా సేకరించామని, పంటలబీమా పథకాన్ని తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు మొరగటం మానేసి వాళ్ల స్థాయికి తగ్గట్టు ప్రవర్తిస్తే మంచిదని మంత్రి పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీపై సరఫరా చేస్తున్న పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ తదితర అంశాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. వర్షాలతో పచ్చిరొట్ట విత్తనాలకు డిమాండ్ పెరిగిందని అధికారులు – మిగతా 2వ పేజీలో

# కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నా

### 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరితే ఆయనను సన్మానిస్తా
### బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా సర్కారుకు ఢోకా లేదు
### పదేళ్లు కేటీఆర్, హరీశ్‌లు దందాలే చేశారా?: జగ్గారెడ్డి



**హైదరాబాద్, మే 24:** పాతికమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాము స్వాగతిస్తున్నామని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి అన్నారు. ఆయన చెప్పింది జరిగితే ఆయనకు సన్మానమూ చేస్తానని చెప్పారు. ప్రభుత్వాలను పడగొట్టడంలో బీజేపీ నేతలు ప్రొఫెసర్లని వ్యాఖ్యానించారు. ఆ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఢోకా లేదన్నారు. వచ్చే ఐదేళ్లూ ఆయనే సీఎంగా ఉంటారని స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లా డుతూ.. కిషన్‌రెడ్డి కూడా దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి దారిలోనే నడుస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. మంచి పని చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రశంసించే గుణం వాజ్‌పే యీదన్నారు. నిండు పార్లమెంటులో వాజ్‌పేయి.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీని దుర్గామాతతో పోల్చారని గుర్తుచేశారు. పాతిక మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెసలో చేరుతున్నారంటూ కిషన్‌రెడ్డి అన్నారంటే.. 5 నెలల కాంగ్రెస్ పాలన – మిగతా 2వ పేజీలో

# ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కే మా మద్దతు

### సీపీఎస్ ఉద్యోగుల సంఘం, మాల మహానాడు సంఘాల జేఏసీ

**పంజగుట్ట,హైదరాబాద్, మే 24:** వరంగల్-ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే తమ మద్దతు అని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో శుక్రవారం తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి – మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 25 మే, 2024

# రైతులను ముంచినందుకే మిమ్మల్ని ఓడించారు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. 50,942 క్వింటాళ్ల జీలుగు, 11,616 క్వింటాళ్ల జనుము, 236 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలను అందుబాటులోకి తీసుకురాగా 20,518 క్వింటాళ్ల విత్తనాలను రైతులు కొనుగోలు చేశారని, 30,400 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. 56 లక్షల పత్తి విత్తనాల ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, 7.22 లక్షల ప్యాకెట్ల విక్రయం జరిగిందన్నారు. వివిధ కంపెనీలకు సంబంధించి గత సంవత్సరం తాలూకు బకాయిలను అధికారులు ప్రస్తావించగా, వాటి విడుదలకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# హత్యలను రాజకీయాలకు ముడిపెడుతున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

పన్నుతున్నారని కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి ఆరోపించారు.

**మత విద్వేషాలు రెచ్చగొట్టాలనే..**

ముస్లిం రిజర్వేషన్లపై ప్రధాని మోదీ, అమిత్ షా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలను చూస్తున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మండిపడ్డారు. 4 శాతం ముస్లిం రిజర్వేషన్ల కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. రెచ్చగొట్టే ప్రకటనలతో కేసును ప్రభావితం చేసేందుకు యత్నిస్తే మోదీ, షాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాకిస్థాన్ పట్ల కాంగ్రెసకు మెతకవైఖరే ఉంటే 1971లో బంగ్లాదేశ్ ముక్తి వాహినీకి మద్దతు ఇచ్చేదే కాదని, బంగ్లాదేశ్ ఏర్పడి ఉండేదే కాదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ అన్నారు. 'ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియాగాంధీ ఏ హోదాలో వస్తున్నదంటూ కిషన్‌రెడ్డి ప్రశ్నిస్తున్నడు. తెలంగాణ ఇచ్చిన తల్లి హోదాలోనే ఆమె వస్తున్నది' అని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ అన్నారు.

## ఎమ్మెల్సీ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కే మా మద్దతు

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో పాత పింఛను విధానం పునరుద్ధరణ చేసే దిశగా ప్రజాపాలన సాగుతున్నందున కాంగ్రెస్ అభ్యర్థిని సీపీఎస్ ఉద్యోగులు బలపరుస్తున్నట్లు చెప్పారు. కాగా, రహదారులు, భవనాల శాఖలో పని చేస్తూ చనిపోయిన సీపీఎస్ ఉద్యోగి కుటుంబానికి పింఛను పత్రాలను ఆయన అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే అని మాలమహానాడు, మాల ప్రజాసంఘాల జేఏసీలు ప్రకటించాయి. దళిత బహుజన పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాలమహానాడు నాయకులు పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్నకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని తెలంగాణ మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ విజ్ఞప్తి చేశారు.

# 'రేవంత్' కేసుపై అర్ధరాత్రి విచారణ!

(మొదటిపేజీ తరువాయి)

అత్యవసర పిటిషన్‌లు మాత్రమే దాఖలు చేయాల్సి ఉంటుంది. గురువారం వెకేషన్ బెంచ్ జాబితాలో ఉన్న కేసుల విచారణ పూర్తయి.. ఈ కేసు విచారణ వచ్చేటప్పటికి సమయం అర్ధరాత్రి ఒంటిగంట అయింది. అయితే బీజేపీ రాష్ట్ర శాఖ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని.. అర్ధరాత్రి ఒంటి గంటకు విచారించాల్సినంత ముఖ్య విషయం కాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఏమిటో తెలుసుకుని చెప్పాలని రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావుకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతకుముందు పిటిషనర్ తరఫున న్యాయవాది హంస దేవినేని వాదనలు వినిపిస్తూ.. ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేసి 45 రోజులవుతోందని.. చట్టప్రకారం ఇలాంటి ఫిర్యాదులపై రోజువారీ విచారణ చేపట్టాల్సి ఉండగా మేజిస్ట్రేట్ సుదీర్ఘ కాలం వాయిదా వేశారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ రోజుకీ రెచ్చగొట్టే ప్రసంగాలు కొనసాగిస్తున్నారని.. అవన్నీ సామాజిక మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తమ ఫిర్యాదును జూలై 3 వరకు వాయిదా వేయడాన్ని కొట్టేసి అత్యవసరంగా విచారణ చేపట్టేలా దిగువ కోర్టుకు ఆదేశాలు జారీచేయాలని కోరారు. ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదనలు వినిపిస్తూ.. దిగువ కోర్టు ప్రైవేటు ఫిర్యాదును కేవలం వాయిదా మాత్రమే వేసిందని.. దానిపై హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయడం చెల్లదని పేర్కొన్నారు. అర్ధరాత్రి విచారించాల్సినంత అత్యవసర విషయం కాదని.. ఈ పిటిషన్‌లో ప్రభుత్వ వాదన వినకుండా ఎలాంటి ఆదేశాలు ఇవ్వరాదని పేర్కొన్నారు. పూర్తివివరాలు తెలుసుకునే వరకు సమయం ఇవ్వాలని.. ఈ పిటిషన్‌కు విచారణార్హత లేదని పేర్కొన్నారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. ఈ కేసు కోసం అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఎందుకు వేచి ఉన్నారు? ఇందులో అంత అతస్యవసరం ఏముంది? అని పిటిషనర్ తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై సూచనలు తెలుసుకుని చెప్పాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఆదేశాలు జారీచేసింది. విచారణను జూన్ 4వ తేదీకి వాయిదా వేసింది.

# కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నా

(మొదటిపేజీ తరువాయి)

బాగుందని ఆయన ఒప్పుకున్నట్లే కదా అన్నారు. బీజేపీ ఎమ్మెల్యేల్లోనూ కొంతమంది బయటకొస్తారని అనుకుంటున్నామని చెప్పారు. ధాన్యానికి మద్దతు ధర నిర్ణయించేది కేంద్రమేనని పేర్కొన్నారు. కేటీఆర్, హరీశ్‌రావులు సీఎం రేవంత్‌పైన బుర ద చల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వారు దందాలు చేశారని చెప్పి.. తాము కూడా చేసినట్లు భ్రమపడి మాట్లాడుతున్నార న్నారు. మంత్రి జూపల్లిపైన కేటీఆర్ అభాండాలు వేస్తున్నారని, రాష్ట్రంలో హత్యారాజకీయాలు లేవని, ప్రభుత్వమూ దాన్ని ప్రోత్సహించబోదని జగ్గారెడ్డి చెప్పారు.

# మల్లారెడ్డికి మరో షాక్!

**బొమ్మరాసిపేట పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో**

**రెండేళ్ల క్రితం ఆరెకరాల పట్టా భూమి కొనుగోలు**

**చుట్టూ ఆర్నెల్ల క్రితం ప్రహరీ నిర్మాణం**

**ఫిర్యాదుతో కూల్చివేసిన అధికారులు**

**శామీర్‌పేట, హైదరాబాద్, మే 24:** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి మరో షాక్ తగిలింది. మొన్నటికి మొన్న సుచిత్రలోని భూ వివాదం తాలూకు కాక చల్లారకముందే తాజాగా బొమ్మరాసిపేట గ్రామ పరిధిలోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఆయన అక్రమంగా నిర్మించిన ప్రహరీ తెరమీదకొచ్చింది. ఈ ప్రహరీని శుక్రవారం అధికారులు కూల్చివేశారు. రంగారెడ్డి జిల్లా శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట పరిధిలోని పెద్ద చెరువు ఎఫ్టీఎల్, బఫర్‌జోన్లలోని సర్వే నంబర్-408లోని ఆరు ఎకరాల పట్టా భూమిని రెండేళ్ల క్రితం మల్లారెడ్డి కొన్నారు.. ఏడాది క్రితం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆరు నెలల క్రితం ఆ భూమికి చుట్టూ ప్రహరీని నిర్మించారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలోని భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. ఈ క్రమంలో స్థానిక ప్రజలు, మల్లారెడ్డి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం పెద్దచెరువు పరిధిలోని ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో మల్లారెడ్డి నిర్మించిన ప్రహరీని కూల్చివేయాలని కలెక్టర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు శుక్రవారం ఉదయం 7 గంటలకు అధికారులు సిబ్బంది.. యంత్రాలతో బొమ్మరాసిపేటకు వెళ్లారు. పెద్ద చెరువు సమీపంలో మల్లారెడ్డికి చెందిన పట్టా భూమిలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలోని ప్రహరీని కూల్చివేయించారు. కాగా పెద్ద చెరువు బఫర్‌జోన్ పరిధిలోని 408, 407 సర్వే నంబర్లలో పోలీసు



శాఖలోని నలుగురు అధికారులు వెయ్యి గజాల చొప్పున కొనుగోలు చేసి అక్రమంగా ప్రహరీలను నిర్మించారు. స్థానికుల ఫిర్యాదుతో ఈ గోడలనూ అధికారులు కూల్చివేశారు.

**సుచిత్ర భూ వివాదంలో లభించని ఊరట**

సుచిత్ర పరిధిలోని ఓ భూవివాదంలో హైకోర్టును ఆశ్రయించినా మల్లారెడ్డికి ఊరట లభించలేదు. కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామంలో 82, 83 సర్వేనంబర్లలోని 2.14 ఎకరాల విషయంలో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారు జోక్యం చేసుకోకుండా ఆదేశిలివ్వాలని కోరు తూ హైకోర్టులో మల్లారెడ్డి, అల్లుడు రాజశేఖర్ రెడ్డి, కుమారుడు మహేందర్ రెడ్డి పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ అనిల్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదిస్తూ వివాదంలో ఉన్న భూమిని 2011లో మల్లారెడ్డి కొనుగోలు చేసి, లీజుకు ఇచ్చారని, ఈనెల 18న కుత్బుల్లాపూర్ తహసీల్దార్ తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసుల సహాయంతో సర్వే చేపట్టారని పేర్కొన్నారు. కొంతమంది సంఘవ్యతిరేక శక్తులు భూ కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. సదరు భూమిపై సివిల్ కేసులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఆదేశాలివ్వలేమని, సంబంధిత రికార్డులు, కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# మోసపోతే గోస పడతారని చెప్పాం..

**అయినా మార్పు కావాలని కాంగ్రెస్‌ను గెలిపించారు**

**హత్యా రాజకీయాలకు తెరతీసిన రేవంత్ సర్కార్**

**ఉచిత బస్సు హామీ తప్ప ఇంకేమీ చేయలేదు: కేటీఆర్**

**యాదాద్రి/దేవరకొండ/నకిరేకల్/హైదరాబాద్, మే 24:** "మోసపోతే గోస పడతారని, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దని అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పినప్పటికీ వినలేదు. కాంగ్రెసనే గెలిపించారు. రేవంత్ సర్కార్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా హత్యా రాజకీయాలు చేస్తోంది" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దామెరలో, నల్లగొండ జిల్లా దేవరకొండ, నకిరేకల్‌లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి అన్ని గ్రామాలు, తండాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించిందన్నారు. ఉచిత బస్సు హామీ తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెసకు మొదటి హెచ్చరిక జారీ చేసేదే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితమని అన్నారు. ఈ ఉపఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పోదని, కానీ ప్రశ్నించే గొంతును గెలిపించాలని కోరారు. పదేళ్ల నిజం, ఆరు నెలల అబద్ధం మీ ముందు ఉన్నాయని, పట్టభద్రులు ఆలోచన చేయాలన్నారు. తనపై 54 క్రిమినల్ కేసులు ఉన్నాయని తీన్మార్ మల్లన్నే



ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి గోల్డ్ మెడలిస్ట్ అని, కాంగ్రెస్ అభ్యర్థి బ్లాక్ మెయిలర్ అని కేటీఆర్ అన్నారు.

**ఆర్టీసీ ఎండీని కోర్టుకు లాగుతాం**

అధికారంలో ఉన్న వారి మాటలు విని వేధిస్తే కోర్టుకు లాగుతామని డీజీపీ రవిగుప్తా, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌లను కేటీఆర్ హెచ్చరించారు. ఆర్టీసీ కొత్తలోగో ప్రచారం విషయంలో బీఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేయడం పట్ల శుక్రవారం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ఆర్టీసీ కొత్తలోగో అంటూ ప్రచారం చేసిన ఎన్టీవీ, బిగ్‌టీవీ చానెళ్లు, వెలుగు దినపత్రికపై కేసులు ఎందుకు పెట్టలేదని నిలదీశారు. నిజాలను బట్టబయలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతున్నారు.. మరి నకిలీవార్తలు ప్రచారం చేస్తున్న సీఎంను జైల్లో ఎందుకు పెట్టరని పోలీసులను ప్రశ్నించారు.

# ఇవెక్కడి పాలిట్రిక్స్‌రా మామా..!!

**పీఠం కోసం ఓ మేయర్ ఆరాటం**

**రూ.60 లక్షల భూవివాదంతో**

**అవిశ్వాసం పెట్టిన సభ్యులు**


**తీర్మానం వీగేందుకు**

**రూ.కోట్ల ఖర్చుతో బ్యాంకాక్‌లో క్యాంపు**

**హైదరాబాద్ సిటీ, మే 24:** ఇదెక్కడి మాసురా మామా..!! ఇటీవల విజయవంతమైన హనుమాన్ సినిమాలో బాగా పేలిన డైలాగ్ ఇది. తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయేందుకు ఓ మేయర్ చేస్తోన్న రాజకీయం తెలిస్తే.. 'ఇవెక్కడి పాలిట్రిక్స్‌రా మామా" అని ఎవరైనా నివ్వెరపోవడం ఖాయం. గోటితో పోయేదానికి గొడ్డలి దాకా తెచ్చుకున్నట్టు.. రూ.60 లక్షల భూవివాదంతో తేడాలు వచ్చి కార్పొరేటర్లు తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగేందుకు సదరు మేయర్ ఏకంగా రూ.3కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఆ రూ.60 లక్షలు ఇచ్చేస్తే సరిపోయే చోట 'అసలు తగ్గేదేలే' అన్నట్టు తన వర్గం కార్పొరేటర్లను బ్యాంకాక్‌కు తరలించి క్యాంపు రాజకీయాలు నడుపుతున్నారు. హైదరాబాద్ నగర శివారులోని ఓ కార్పొరేషన్‌లో జరుగుతున్న ఈ రాజకీయం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. నిజానికి, కార్పొరేషన్ ఎన్నికల్లో అక్కడి మేయర్ పీఠాన్ని బీఆర్ఎస్ దక్కించుకుంది. కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి అక్కడ గెలిచిన కార్పొరేటర్లంతా బీఆర్ఎసలో చేరిపోగా.. అంతాకలిసి అన్ని పనులు కలిసిమెలిసి చేసుకునేవారు. ఏదైనా పని చేయాలంటే అందరూ కలిసి పెట్టుబడి పెట్టి పనులు పూర్తి చేసి ఆదాయాన్ని పంచుకునేవారు. అయితే, నగర శివారులోని ఓ వివాదాస్పద భూముల్లో మేయర్ నుంచి కార్పొరేటర్ల వరకు అంతా కలిసి రూ.3లక్షల చొప్పున రూ.60 లక్షల దాకా పెట్టిన పెట్టుబడి ఈ కథను మార్చేసింది. భూవివాదం తేలకపోవడంతో తమ పెట్టుబడి తిరిగివ్వాలని సభ్యులంతా మేయర్‌ను అడుగుతుంటే ఆయన రేపు, మాపు అంటూ దాటవేసేవారు. అంతా కలిసి విందులో కూర్చున్నప్పుడు పెట్టుబడి డబ్బులు తిరిగిస్తాన నడం.. తెల్లారేసరికి డబ్బుల్లేవంటూ చేతులెత్తేయడం మేయర్ కు పరిపాటిగా మారింది. దీంతో సభ్యుల మధ్య సంబంధాలు చెడిపోయి దూరాలు పెరిగి వర్గాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మేయర్, బీఆర్ ఎస్‌ను విభేదించి కాంగ్రెసలో చేరిన 14 మంది సభ్య లు అవిశ్వాసం పెట్టారు. ఆ తీర్మానం వీగేందుకు మేయర్ ప్రస్తుతం డబ్బు వెద జల్లుతున్నారు. తనతో విభేదించిన వారిని మచ్చిక చేసుకునేందుకు రూ.20లక్షల నుంచి రూ.30లక్షల వరకు ఆఫర్ చేస్తున్నాడట. ఆ విధంగా తనతో ఉన్న 12మందిని 15రోజుల పాటు కోటి రూపాయల ప్యాకేజీలో ఏకంగా బ్యాంకాక్‌కు తీసుకెళ్లడం విశేషం. ఈ లె క్కలు తెలుసుకున్న ఇతర కార్పొరేటర్లు.. రూ.60 లక్షలు తిరిగిస్తే సరిపోయే చోట మేయర్ పదవి కోసం రూ.3కోట్లకు పైగా ఖర్చు ఆశ్చర్యపోతున్నారు.

# ఈ నెల జూన్ 6 నుండీ 8 వరకు జరిగే 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ కు ముఖ్య మంత్రి రేవంత్‌కు ఆహ్వానం

**అసోసియేషన్ ఆర్గనైజింగ్ చైర్మన్ సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి : మే 24(వాయిస్ టుడే):** నేషనల్ త్రోబాల్ సీనియర్ 47వ ఛాంపియన్ షిప్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం రేవంత్ రెడ్డి నివాసంలో తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హైదరాబాద్ హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ అకాడమీలో జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్‌కి ఆహ్వాన పత్రం అందచేసి, భారత దేశంలోని 25 రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌ను రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ ఎంఎస్‌లపై నిషేధం

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, డాక్టర్ ప్రియాంక అలా**




**భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 24:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ -ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని,రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్‌లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25 వ తేదీ సా.4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దనిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల కోరారు.

# తీన్మార్ మల్లన్నకు మున్నూరుకాపు మహాసభ సంపూర్ణ మద్దతు

**మున్నూరుకాపు మహాసభ ఉపాధ్యక్షుడు కొండూరు వినోద్ కుమార్**

**హైదరాబాద్ మే 24(వాయిస్ టుడే):** నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎభన్నికలలో పోటీ చేస్తున్న మున్నూరుకాపు ముద్దుబిడ్డ, సీనియర్ జర్నలిస్ట్ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు, న్యాయవాది మణికొండ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం కాచిగూడలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మణికొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న తీన్మార్ మల్లన్న గత ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప



మెజారిటీతో ఓడిపోయారని, ఈసారి జాతీయ కాంగ్రెస్ పార్టీ పోటీ నుండి చేస్తున్నందుకు అత్యధిక మెజారిటీతో తీన్మార్ మల్లన్న గెలిపించాలని పేర్కొన్నారు. మున్నూరుకాపు మహాసభ ఉపాధ్యక్షుడు, మున్నూరు కాపు ఐక్య పోరాట సమితి అధ్యక్షుడు, న్యాయవాది కొండూరు వినోద్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తి చూపినందున అక్రమ కేసులు బనాయించి జైలుపాలు చేసిన తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించి మున్నూరు కాపుల సత్తా చాటాలని కోరారు. మహాసభ ప్రత్యేక ఆహ్వానితులు, మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి, ప్రధాన కార్యదర్శి, పిసిసి ఓబీసీ విభాగం, ఉపాధ్యక్షులు కట్టెల సుభాష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం నాయకుడు, బడుగు, బలహీన వర్గాల వాణిని విధాన సభలో వినిపించడానికి తీన్మార్ ను మల్లన్న అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తీన్మార్ మల్లన్న గెలిపిస్తే మంత్రివర్గంలో స్థానం ఖాయం అని తెలిపారు. సమావేశములో మున్నూరుకాపు మహాసభ కార్యదర్శి, కొంతం సురేష్ బాబు, ఉపాధ్యక్షులు మణికొండ రమేష్ కుమార్, మించు ఆనంద్, ప్యాట రవీందర్, అయిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 25 మే, 2024

## పేదలను ఆదుకుని అన్ని వర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లిబీ మే 24(వాయిస్ టుడే):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి బొకే అందజేసి మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని, పేదల పెన్నిధి మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ లో కీలక పదవి లో ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో కి తీసుకువచ్చిన ముఖ్యుల్లో మహేష్ కుమార్ గౌడ్ ఒకటే అని చెప్పక తప్పదు అన్నారు. పేదల పక్షాన నిలిచి ఉండే పార్టీ కాంగ్రెస్ అయితే దేశంలో దారిద్య నిర్మూలనకు కృషి చేసిన రాజకీయ పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అబ్దుల్ బాకీ, ప్రభాకర్ రెడ్డి నగర్ అధ్యక్షులు, సంజీవరావు, కాంగ్రెస్ నాయకులు, రేష్మ బి బ్లాక్ అధ్యక్షురాలు, పొన్నం రజిత, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్, అరవింద, నితీష్ కుమార్ గౌడ్, అక్బర్ భాయ్, అల్లావుద్దీన్ ,టిల్లు, మధు మోయిస్, డా. విజయ భవాని, మధు, కలాం, దుర్గా ప్రసాద్, మహేష్, నిశ్చల్, శ్రీకాంత్, సుదర్శన్, నమ్రత, ప్రసన్న, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్



**వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.24** జడ్చర్ల మున్సిపల్ పరిధి 12 వ వార్డు ఎల్ఐసి ఆఫీస్ ప్రక్కన నూతనంగా ప్రారంభిస్తున్న శ్రీ కృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ముఖ్య అతిధులుగా జడ్చర్ల మున్సిపల్ ఛైర్పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్, వైస్ ఛైర్పర్సన్, పాలాది సారిక రాంమోహన్, చేతుల మీదగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ రఘురాం గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్స్ లత, కోట్ల ప్రశాంత్ రెడ్డి, ఉమాశంకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి గారు, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా.. నీటిలో మునిగిపోయిన యువకుడు మృతి



మృతుడు మంగలి ఆంజనేయులు

**మే.14 వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట:** ఈత సరదా ఓ యువకుడి నిండు ప్రాణాన్ని బలిగొన్నది. మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామా నికి చెందిన మంగలి హరిబాబు కుమారుడు ఆంజనేయులు (26) శుక్రవారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలో గల పెద్ద చెరువులో సరదాగా ఈత కొట్టడానికి వెళ్ళాడు. ఈత కొడుతూ నీటి మధ్యకు వెళ్ళిన ఆ యువకుడికి దమ్ము రావడంతో అతడితో పాటు ఈత కొడుతున్న యువకులు నీటిలో నుండి పైకి లాగే ప్రయత్నం చేశారు.అతడిని బయటకు లాగేందుకు వారికి కూడా శక్తి సరిపోక పోవడంతో వారందరూ చూస్తుండగానే ఆ యువకుడు నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయాడు. సంఘటన గురించి తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి వెళ్లి యువకుడు శవం కోసం చెరువు నీటిలో గ్రామ యువకులు గాలింపగా యువకులకు మృతదేహం నీ నవాబు పెట్ పోలీస్ అనుమతులతో బయటకు తీయడం జరిగింది.

## మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించండి..!

### మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న శాసనసభ్యులు మందుల సాముయేల్, తుంగతుర్తి రవి పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



**వాయిస్ టుడే న్యూస్, మే 24 మేడిపల్లి:** ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి మద్దతుగా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సాముయేల్ తో కలిసి ప్రచారం చేయటం జరిగింది. అనంతరం తుంగతుర్తి మండలం లోని వెంపటి, తాటిపాముల మరియు పలు గ్రామాలలో తీన్మార్ మల్లన్నకి మద్దతుగా ప్రచారం చేయటం జరిగింది. మోత్కూర్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల, బూత్ లెవెల్ సమావేశం లో పాల్గొన్న శాసనసభ్యులు మందుల సాముయేల్ మరియు పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి,పవన్ గౌడ్, మోహన్, అయిలేష్ యాదవ్ ,ఎం డి మజర్, భాస్కర్,కవిడ కుమార్,వంగూరి పరమేష్, సాయి రెడ్డి, నరేష్, రాజు, ప్రేమ్ కుమార్,విష్ణు, కరీం, జాఫర్, హయమద్,షానూర్, తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా చెరువుల సుందరీ కరణ, మురుగునీటి కలవాలని నిర్మాణం: ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, మే 24(వాయిస్ టుడే):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులలో భాగంగా రూ. 7 కోట్ల 73 లక్షల అంచనావ్యయంతో నూతనంగా చేపడుతున్న చెరువులో మురుగు నీరు కలవకుండా చేపడుతున్న మురుగు నీటి మల్లింపు కాల్వ నిర్మాణం పనులను శుక్రవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు చేపట్టామని, చెరువు లో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మల్లింపు పనులను వేగవంతం చేయాలని, వైశాలి నగర్ నుండి ఈర్ల చెరువు అలుగు వరకు డ్రైనేజి వ్యవస్థ మల్లింపు కాల్వ నిర్మాణం పనులకు వేగం పెంచాలని,పనులు నాణ్యత ప్రమాణాల తో చేపెట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. చుట్టుపక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు చెరువులో కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు, చెరువు చుట్టుపక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, మురుగు నీటి కాల్వ పై స్లాబ్ లు వేయాలని, ప్రజల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని పనులు వేగవంతం చేయాలని, పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా చెరువు సుందరికరణలో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియ చేసారు. చెరువు సంరక్షణలో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని, చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా చెరువులను సుందరికంచి, ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది, తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పటం జరిగినది. చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని, చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లో సంరక్షిస్తామని, చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసి, ప్రజలకు చక్కటి ఆహ్లాదక రమైన వాతావరణాన్ని అందిస్తామని, అలాగే నియోజక వర్గంలోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్,బాబు మోహన్ మల్లేష్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు

## సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో పూర్వ వైభవంకై కృషి



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 24 2024(వాయిస్ టుడే):** బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తామరి సూరిబాబు, నాయకులు సిద్దాంషెట్టి రాజమొగిలి ఆధ్వర్యంలో బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ లో వార్డుల మూసివేత వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంపై బెల్లంపల్లిలో సింగరేణి రిటైర్డ్ కార్మికులకు ప్రస్తుతం పని చేస్తున్న సింగరేణి కార్మిక కుటుంబాలకు మద్దతుగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ కు పూర్వ వైభవం తీసుకురావాలని, అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా డాక్టర్లను నియమించాలని, అన్ని రకాల వైద్య పరికరాలను సమకూర్చాలని, వార్డ్ బాయ్స్ ను, అన్ని రకాల మెడికల్ సిబ్బందిని, మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని ఎడల బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లి బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటలో వైద్యులు చేస్తున్నటువంటి నిర్లక్ష్యాన్ని వివరించి, ఎమ్మెల్యే ద్వారా సింగరేణి యాజమాన్యానికి ప్రభుత్వం దృష్టికి బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ పరిస్థితి వివరించి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా, ఎమ్మెల్యే ద్వారా మేము అంతా కలిసి పనిచేస్తామని, బెల్లంపల్లి ఏరియాలోని సింగరేణి రిటైర్డ్ కార్మికుల కుటుంబాలకు ప్రస్తుతం పని చేస్తున్న కార్మికుల కుటుంబాలకే కాకుండా గతంలో ప్రైవేటు వ్యక్తులకు ఎలాగైతే వైద్య సదుపాయాలు చేశారో, అదేవిధంగా ప్రైవేట్ వ్యక్తులు కూడా వైద్య సదుపాయం బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ లో అదే విధంగా ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తెలియజేసి తప్పకుండా సదుపాయం అందే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మాత్తమరి సూరిబాబు, నాయకులు సిద్ధంశెట్టి రాజమౌళి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు మల్లారపు చిన్నరాజు, రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, జిల్లా జనరల్ సెక్రెటరీ గెల్లి జయరాం, నాయకులు అమానుల్లా ఖాన్, బాకం మల్లేష్, రాజరత్నం, వెంకటస్వామి, సింగ్ ఆడే, మత్తమారి జగన్, పోతురాజుల శ్రీనివాస్, బాబర్ ఖాన్, గాదం రమేష్, కలువల చంద్రయ్య, కృష్ణమోహన్, అల్లం కిషన్, వాజిద్ ఖాన్, మీస నారాయణ, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు...


## జనవాసాల నడుమ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ వద్దు..!




**వాయిస్ టుడే న్యూస్, మే 24 మేడిపల్లి:** జనావాసాల మధ్యలో ఏర్పాటు చేస్తున్న మైనారిటీ రెసిడెన్షియల్ కాలేజిని ఎత్తివే యాలని న్యూ సాయినగర్ అసోసియేషన్, సాయి నగర్ అసోసియేషన్ కాలనీలు డిమాండ్ చేశారు. పీర్జాది గూడా కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ హయత్‌నగర్‌లో ఉన్న మైనారిటీ కాలేజీని ఇక్కడికి తీసుకురావడానికి కారణం ఎంటి, ఇప్పటికే ఇక్కడ అన్ని కాలేజి, హాస్టల్స్ తో మేము నానా ఇబ్బందులకు గురవుతున్నాము.ఇక్కడ రోడ్లు అన్ని 20 ఫీట్స్ ఉంటాయి.ఒక చిన్న ఫంక్షన్ నిర్వహిస్తేనే ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నాం.మా కాలనీలలో నివసించే మహిళలకు ఇప్పటికే భద్రత లేదు,దీనికి తోడు ఒక మైనారిటీ కళాశాల పెడితే చాలా ఇబ్బందులు పడతాము.ఈ కాలేజి విషయం పై కలెక్టర్ కు కూడా పిర్యాదు చేసాము.ఇప్పటికైనా ప్రభుత్వం,ఇక్కడి అధికారులు చర్యలు తీసుకొని మైనారిటీ కాలేజీకి పర్మిషన్ రద్దు చేయాలి.లేని పక్షంలో పర్మిషన్ రద్దయ్యే వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు పవన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన పోలీస్ అధికారులు తయారవ్వాలి

### జి. సుధీర్ బాబు ఐపీఎస్




**వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.24:** పాల మూరు జిల్లా శిక్షణా కేంద్రం జడ్చర్ల నందు పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన మల్టీ జోన్ టు ఎఐ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేయడం వలన సమాజసేవలో పాల్గొన్నట్లే అని అన్నారు, మీరందరూ చాలా నిబద్ధతతో పని చేయాలని అనునిత్యం ఇండోర్ మరియు అవుట్డోర్ పై శిక్షణ నందు దృష్టి సారించి మంచి నాలెడ్జ్ పెంచుకొని సమాజం గర్వించేటట్లు విధులు నిర్వహించాలని, ప్రస్తుతం ప్రజలను మోసం చేసే విధానాలు చాలా మారాయి, అందులో ముఖ్యమైనది సైబర్ నేరాలు సైబర్ నేరాల పట్ల మంచి శిక్షణ తీసుకొని ప్రజలలో సైబర్ నేరాల అవగాహన కల్పించాలని అన్నారు, ఎంత క్రమశిక్షణగా ఉంటే అంత మంచిదని అలాగే మంచి శిక్షణ పొందగలుగుతారని అన్నారు, మీరందరూ మంచి శిక్షణ పొంది, శిక్షణ కేంద్రానికి మరియు మీ జిల్లాకు మంచి పేరు తీసుకు రాగలరని అన్నారు. అనంతరం డిటిసి నందు మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, డిటిసి డి.ఎస్.పి నర్సింలు, మహబూబ్ నగర్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


## తోటి ఆడబిడ్డకు ఆర్థిక సాయం అందజేత



**వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.24:** నవాబు పెట్ మండలం కాకర్లపాడు గ్రామం చెందిన ఎండి బాబు. ఆయన కూతురు రోగ్జాన బేగం పెళ్లి సందర్భంగా శుక్రవారం కాకర్లపాడు గ్రామం యువకులు అందరూ కలిసి తన వంతు సాయంగా 3600 రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్యనారాయణ. రాఘవేందర్, రాజు, ఆంజనేయులు, జంగయ్య, మాధవ్, శ్రీనివాసులు, అంజయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహా స్వామి రథోత్సవం..

### పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి..



**మక్తల్ మే 24వాయిస్ టుడే ప్రతినిధి:** మాగనూరులోని లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం అట్టహాసంగా జరిగింది. తెల్లవారుజామున జరిగిన రథోత్సవానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. పెద్ద ఎత్తున చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు రథోత్సవానికి తరలివచ్చారు. సాయంత్రం పాల ఉట్ల కార్యక్రమం సైతం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ పూర్తి..




**మక్తల్ మే 24 వాయిస్ టుడే ప్రతినిధి:** నారాయణ పేట్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో పథకం లో భాగంగా ఏర్పాటు చేసి 45రోజులపాటు ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి కావడంతో.. మక్తల్ మండల కేంద్రంలో సర్టిఫికెట్స్ ను జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు అందజేశారు. ఈ కార్యక్రమం లో మక్తల్ సీడీపీవో సరోజినీ, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ నరసింహ, విజయ్, అనిత, శ్రావణి ,స్వప్న, రేణుక పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలని వినతి



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 24 2024 (వాయిస్ టుడే):** బెల్లంపల్లి మున్సిపాలిటీ 15వ వార్డ్ లో విద్యుత్ తీగలకు అడ్డంగా అనేక చెట్లు పెరిగాయని, రానున్న వర్షాకాలం దృష్ట్యా వర్షాలకు చెట్ల కొమ్మలు విరిగి తీగలపై పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంది కాబట్టి అలాంటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ ఏ.ఈ బి.శ్రీనివాస్ కి యువ నాయకులు చింతల లోకేశ్వర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి



**వాయిస్ టుడే మే 25 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు కట్టి ఇచ్చిన బెడ్ రూమ్ ఇళ్లలో సుమారు 100కు పైగా ఇండ్లకు పూర్తి చేయకుండానే ఆగమేఘాల మీద లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఇండ్లు పూర్తికాని లబ్ధిదారులు శుక్రవారం నాడు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపీపీ గడిపే మల్లేష్ ను హుస్నాబాద్ పట్టణంలోని అణబేరి సింగిరెడ్డి అమరల భవన్లో స్వయంగా కలిసి వినతిపత్రం సమర్పించారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాధితుల గోడి విని వెంటనే స్పందించిన గడిపి మల్లేష్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బీసీ సంక్షేమ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాధితుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని గడప మల్లేష్ కోరారుద

# రైతులకు భూసార పరీక్షల ఉపయోగం, వేసవిలో చేసే పనులపై అవగాహన



**సైదాపూర్ మే 24:(వాయిస్ టుడే):** మండలంలోని రామచంద్రాపూర్ గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామ రైతులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త బి మమత మాట్లాడుతూ రైతులు ఈ వేసవిలో తప్పకుండ భూసార (మట్టి )పరీక్షలు చేయించుకోవాలని, వాటిలో వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని, దీని వల్ల ఎరువుల వినియోగం అవసరం ఉన్నంత వరకే వాడడం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి నేల కాలుష్యం తగ్గుతుంది.రైతులు ఈ వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి, పశువుల పెంటలు, చెరువు మట్టి వేసుకోవాలని , మందలు పెట్టించు కోవాలని . పచ్చిరొట్ట ఎరువులు జీలుగ, జనుము పిల్లిపెసర, నవధాన్యాలు మొదలగునవి చల్లుకొని పూత దశలో వాటిని కలియ దున్నుకోవడం మరియు పత్తి, మొక్కజొన్న వ్యర్థాలను కలియదున్నడం, జీవన ఎరువులు, వర్మీకంపోస్ట్, వెస్ట్ డికంపోజర్ వాడడం వల్ల భూసారం పెరుగుతుందని తెలపడం జరిగింది.వివిధ పంటలల్లో ఎండు తెగులు నివారణకు ట్రైకో డెర్మావిరిడీని పశువులపెంటలో కలుపుకొని తేమ ఉన్నప్పుడు భూమిలో చల్లుకొని కలియ దున్నుకోవాలి.భూసార పరీక్షల కొరకు రైతులు తీసుకొని వచ్చిన మట్టిని రైతు ల సమక్షంలో పరీక్షలు చేసి రైతులందరికి పరీక్షల ఫలితాలు వెంటనే ఇచ్చి అన్ని వివరాలు చెప్పడం జరిగింది. పైన చెప్పిన అన్ని విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణం కాపాడాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది రజిత సోనీ, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి రైతు వినియోగదారుడే



**మక్తల్ మే 24 వాయిస్ టుడే ప్రతినిధి:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో మక్తల్ మండలం దాసరి దొడ్డి , తిరుమలాపూర్ గ్రామాలలో రైతు చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.దత్తాత్రేయ పాల్గొని మాట్లాడుతూ, ప్రతి రైతు వినియోగదారుడేనని తాను ఖరీదు చేస్తున్న విత్తనాలు, క్రిమి సంహారక మందుల యొక్క రసీదులు,బిల్లులు జాగ్రత్తగా కాపాడుకోవాలని ఒకవేళ తాము కొనుగోలు చేసిన అవి సరిగా పని చేయకపోయినా విత్తనాలు మొలకెత్తకపోయినా వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని వారు సంబంధిత శాస్త్రవేత్తలు కురిపించి ఎంక్వయిరీ చేసి సంబంధిత కంపెనీలపై కేసులు నమోదు చేస్తారని తెలిపారు. ఆ తర్వాత రైతు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చని ఆయన తెలిపారు. అలాగే ఎవరైనా నకిలీ విత్తనాలను స్థానిక ఎరువులను అమ్ముతున్నట్లయితే రైతులు వారి సమాచారాన్ని రహస్యం గా పోలీసు వారికి తెలియజేయాలని కోరారు. న్యాయ సహాయం పొందాలనుకునే వారికి 15100 అనే టోల్ ఫ్రీ ను అందరూ ఉపయోగించుకోవాలని కోరారు . న్యాయ సేవాధికార సంస్థ ముందుకు బాధితులు కోర్టుకు వచ్చి తమ కు అల్పాదాయము ఉందని నిరూపించుకుని ఉచితంగా న్యాయసహాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి మాట్లాడుతూ తీగ జాతి మొక్కలకు సల్ఫర్ మందు పిచికారి చేయవద్దని, వరి వంగడం కు సంబంధించి ఎక్కువ నీరు ఉన్నప్పుడు మందులు కొట్టవద్దని తెలిపారు. న్యాయవాది సురేందర్ మాట్లాడుతూ.. భారత సమాజంలో మహిళ చట్టాలపై అవగాహన తక్కువగా ఉన్నదని, మహిళల రక్షణ నిమిత్తం గృహహింస చట్టము, ఫోక్సో చట్టము, నిర్భయ లాంటి చట్టములు ఉన్నవని అదేవిధంగా రక్షణగా భర్త నుండి భరణము పొందవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు సూర్య ప్రకాష్ సురేందర్, వ్యవసాయ విస్తారణాధికారి యోగి పాల్గొన్నారు.

# తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి గిరిప్రసాద్

లక్షలాది ఏకరాల భూమిని పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్

నేటితరం కమ్యూనిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం


సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా నల్లమల 27వ వర్ధంతి



**భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే:** కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్ కు దక్కుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 27వ వర్ధంతి శుక్రవారం శేషగిరిభవన్ లో ఘనంగా నిర్వహించారు.తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ధృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అధ్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాడన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు వట్టికొండ మల్లికార్జున్ రావు, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఎస్ కె ఫహీమ్, సందెబోయిన శ్రీనివాస్, లింగేష్, పున్నంసింగ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలోని పద్మావతి ఖని మైన్‌ను సందర్శించిన ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ వారి మిత్రబృందం



**(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 24)** శుక్రవారం న కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ ను ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ వారి మిత్రబృందం వారు సందర్శించడం జరిగింది. సింగరేణి సంస్థలో రానున్న సంవత్సరాలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు అధునాతన సాంకేతిక మైనింగ్ పరిజ్ఞానం వినియోగించుటలో భాగంగా వారు పద్మావతి ఖనిని లోని కంటిన్యూషన్ మైనర్ పానెల్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు తో పాటు పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ బి.రవీందర్, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, రామకృష్ణ దస్తారాల డైరెక్టర్ (ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్మెంట్), మనీష్ భట్టి డైరెక్టర్ అండ్ ఇండియా రిప్రజెంటేటివ్ న్యూటిటెక్ ఆస్ట్రేలియాలు పాల్గొన్నారు

# బిడ్డకు ప్రాణం పోసి తల్లి.. ప్రాణం తీసిన డాక్టర్లు

డాక్టర్ నిర్లక్ష్యం.. నిండు ప్రాణం బలి

హాస్పిటల్ వద్ద మృతరాలి బంధువుల ఆందోళన.

మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్.

హాస్పిటల్ చేరుకున్న గజ్వేల్ పోలీసులు.



**వాయిస్ టుడే మే 25 (సిద్దిపేట్ జిల్లా):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో డాక్టర్ నిర్లక్ష్యం వల్ల తన భార్య భవాని మృతి చెందిందని భర్త లక్ష్మణ్ ఆరోపించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ లో మనోహరాబాద్ మండలం రామయి పల్లి గ్రామానికి చెందిన జక్కుల భవాని (22) అనే మహిళా మగ బిడ్డకు జన్మనిచ్చిం దన్నారు. డెలివరీ అనంతరం పరిస్తితి విషమించదని, వెంటనే సిబ్బందికి తెలియజేయ దంతో మళ్ళీ ఆపరేషన్ థియేటర్ తీసుకెళ్లి మాకు చెప్పకుండానే గర్భసంచి తొలగించారని ఆరోపించారు. డాక్టర్ మంజులను పలుమార్లు భవానీ ఆరోగ్యం ఎలా ఉందని అడగగా భాగానే ఉందని చెప్పారన్నారు. కాసేపటికే ఆరోగ్య పరిస్థితి మరింత విషమించిందని డాక్టర్ మంజుల చెప్పడంతో భవానినీ మెరుగైన వైద్యం కోసం హైద రాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందిందన్నారు. విషయం తెలుసుకున్న బంధువులు హాస్పిటల్ వద్ద ఆందోళనకు దిగారు. మృతికి కారణం లక్ష్మి శ్రీనివాస నర్సింగ్ హోమ్ డాక్టర్ కారణమని ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు మృతదేహంతో మృతురాలి బంధువులు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీసులు ఆసుపత్రికి చేరుకున్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలలో విత్తనలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు

వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి



**వాయిస్ టుడే మె 25 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి):** మర్కుక్ మండ లంలోని గణేశపల్లి గ్రామంలో ఫర్టిలైజర్ దుకాణాలలో విత్తనల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విత్తన ప్యాకెట్లపై ఉన్న బార్ కోడ్ లను మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి పరిశీలించారు. ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు అందరూ విత్తనాల నిల్వ ను మరియు ధరల ను పట్టిక బోర్డులో రైతులకు కనపడేవిధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అధికారులు దుకాణాలను తనిఖీ చేసిన సమయంలో వ్యాపారులు విత్తనాల బిల్లులను ఇన్వాయిసు లను అధికారులకు చూపాలన్నారు. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు బిల్లులను తీసుకుని పంట కాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని మండల రైతులకు సూచించారు.నిబంధనలు పాటించని ఫర్టిలైజర్ దుకాణాల వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కోటిలింగాల తయారీ ప్రారంభోత్సవం



**వాయిస్ టుడే మె 25 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా స్వయంభు రాజరాజేశ్వర వాసవి నిత్య అన్నదాన సత్ర సముదాయం నందు కోటి పార్థివ లింగాల తయారీ ప్రారంభోత్సవం జరిగింది శ్రీ సాంబశివ మహాదేవ సేవా సమితి బ్రహ్మ సద్గురు సాంబవేద షణ్ముఖ శర్మ చే కాశీ క్షేత్రంలో వైభవ ప్రవచన యజ్ఞ మరియు శివపాదం మహోత్సవము మరియు కోటిలింగాల భార్గవ లింగార్చనకు కావలసిన కోటి భార్గవ లింగాలను తయారు చేయాలని నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమమును హుస్నాబాద్ పట్టణానికి చెందిన గోమాత సేవా పరిషత్ మరియు ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీపురం ఆధ్వర్యంలో 30 మందికి నిత్య అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి నిత్య అన్నదాన సత్ర సముదాయం మరియు ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాములు గోమాత సేవా హుస్నాబాద్ పట్టణ అధ్యక్షురాలు రాముని కవిత రామిని స్రవంతి తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 25 మే, 2024

## సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సింగం కనకయ్య యాదవ్



**వాయిస్ టుడే మే 25 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సింగం కనకయ్య యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంబరి కిరణ్ యాదవ్. ఉన్నారు

## నిరుద్యోగ యువత తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలి...

మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి..



**సూర్యాపేట, మే 24(వాయిస్ టుడే ప్రతినిధి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని కోరుతూ జిల్లా గ్రంథాలయం నందు పోటి పరిక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతను కలిసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎన్నికల కోడ్ తరువాత మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు కుర్చీలు, ప్యాడ్ లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని మహిళలు తెలియజేశారు.వంద కుర్చీలు, ప్యాడ్ లు తన స్వంత ఖర్చులతో కొనుగోలు చేసి గ్రంథాలయంలో పోటి పరిక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు వెంటనే అందజేస్తానని రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రకటించారు.స్థానిక దుకాణదారులతో మాట్లాడి గ్రంథాలయానికి కుర్చీలు వెంటనే సరఫరా చేయాలని చెప్పడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ తాను పదవ తరగతి నుండి ఇంజనీరింగ్ వరకు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి నని, అమెరికా లో ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ లో ఉన్నతమైన స్థాయి లో పనిచేసిన తాను సూర్యాపేటలో యువత కోసం నియోజకవర్గం లో అందుబాటులో వున్నానని చెప్పారు. గ్రంథాలయంలో సమస్యలు వుంటె తనకు తెలియజేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు నిరుద్యోగ యువత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు..

## రైతులు మోసపోకుండా మంచి విత్తనాలను కొనుగోలు చేసి మంచి పంటను పొందాలి

జమ్మికుంట సిఐ వరగంటి రవి



**జమ్మికుంట మే 24(వాయిస్ టుడే):** హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని రైతులందరూ వర్షాకాలం లో పంటలు వేసుకోవడానికి అందరూ దుక్కి దున్ని విత్తనాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ప్రస్తుత నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉండటం వల్ల రైతు సోదరులందరూ మోసపోకుండా మంచి విత్తనాలను కొనుగోలు చేసి మంచి పంటను పొందాలని హుజురాబాద్ ఎస్పీ శ్రీనివాస్ జి హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ తరపున విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మంచి విత్తనాలతో పాటు నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు మోసపోకుండా నాణ్యమైన విత్తనాలను వరి విత్తనాలను ఎంచుకొని మీ పంట పొలాలలో నాటాలని హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసులు రైతుల సంక్షేమం కోసం పలు సూచనలు చేశారు. విత్తనాలను ఖరీదు చేస్తున్నప్పుడు రైతులు ఖచ్చితంగా బిల్లులు ఎక్కడైనా తక్కువ ధరకు వస్తున్నాయని నకిలీ విత్తనాలను తీసుకుంటే ఆ తర్వాత భారీగా నష్టపోతారని, మీకు వాటిల్లకుండా ఉండాలంటే నా విత్తనాలను ఏంచుకొని ఉండాలని ప్రకటించారు. ఎవరైనా ఎక్కడైనా నకిలీ విత్తనాలు వెంటనే ప్రదర్శించారు మీ దృష్టికి స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానీ, సంబంధిత పోలీసు అధికారులు కానీ లేదా వ్యవసాయ అధికారులకు అందించాలని సూచించారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన పోపాఅధ్యక్షులు శామంతుల శ్రీనివాస్..



**వరంగల్ మే 24 వాయిస్ టుడే:** వరంగల్-ఖమ్మం -నల్గొండ పట్ట భద్రుల ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న శుక్రవారం నాడు నగరలోని వివిధ కార్యక్రమలు సమావేశలలో పాల్గొన్నరు. ఈ సందర్బంగా ఆయనను కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోపా మద్దతును తీన్మార్ మల్లన్న కోరగా తీన్మార్ మల్లన్న గెలుపుకు పద్మశాలి మేధావులు యువతి యూవకులు కృషి చేయాలనీ శామంతుల వారికీ పిలుపిచ్చారు.

# సింగరేణి డైరెక్టర్స్‌తో ఆస్ట్రేలియా ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ భేటీ



**(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 24):** సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో( 2029-30 ఆర్థిక సంవత్సరం లోపు) 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ తో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్ పర్సనల్) ఎన్.వి.కే. శ్రీనివాస్, డైరెక్టర్ జి.వేంకటేశ్వర రెడ్డి డైరెక్టర్ డి. సత్యనారాయణ రావు శుక్రవారం నాడు సింగరేణి ప్రధాన కార్యలయం నందు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్స్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల మరియు భూగర్భ గనుల గురించి, ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును వివరించారు. అలాగే బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియా కమిషనర్ డెనిస్ ఈటెన్ మాట్లాడుతూ ఆస్ట్రేలియా దేశం లో బొగ్గు రంగం లో అమలవుతున్న సాంకేతికతను, వ్యాపార అవకాశాలను తెలుసుకోవటానికి మైనింగ్, రక్షణ, సాంకేతిక విషయాల్లో పరిజ్ఞానాన్ని పరస్పరం సహాయం అందించుకోవటానికి ఆస్ట్రేలియాలో పర్యటించాలని ఆహ్వానించారు. అలాగే మైనింగ్ రంగంలో నూతన సాంకేతికతలపై తమ దేశంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశం లో డైరెక్టర్ (ఆపరేషన్స్ పర్సనల్) ఎన్.వి.కే. శ్రీనివాస్, డైరెక్టర్ జి.వేంకటేశ్వర రెడ్డి డైరెక్టర్ డి. సత్యనారాయణ రావు, ఆస్ట్రేలియా దేశ ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ జిఎం ఎస్‌డి ఎం సుభాని, జిఎం(సిపిపి) ఏ.రవి కుమార్, జిఎం(సేఫ్టీ) కే.గురవయ్య, జిఎం ఎం.సుబ్బా రావు, జిఎం(సోలార్) జివిస్ జానకి రామ్, జిఎం(ట్రాన్స్పోర్ట్) జగన్ మోహన్, జిఎం డివిఎస్ సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెమ్ రాజుజిఎం(ఐటి) రామ్ కుమార్ రావు ఇతర జిఎంలు అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 24:** పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై శుక్రవారం ఐ డి ఓ సి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 3వ తేదీ నుండి జూన్ 13 వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం జిల్లాలో 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు అవుతాయని, నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్ లు,స్మార్ట్ వాచ్ లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ అమలు చెయ్యాలని,విద్యార్థులకు తాగునీరు అందుబాటులో వుంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేలాగా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆయన ఆదేశించారు. 1612 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని అదనపు కలెక్టర్ చెప్పారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపెరెడెంట్ ఆఫీసర్లు 06, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 06, ఇన్విజిలేటర్స్ 83 మరియు ఫ్లైయింగ్ స్క్వార్డ్ బృందాలు 02 నియమించినట్లు తెలిపారు.

**జిల్లాలో ఏర్పాటు చేసిన పరిక్షా కేంద్రాల వివరాలు**

జడ్పీఎస్ఎస్ ఆనందఖని ఓల్డ్ కొత్తగూడెం

జిహెచ్ఎస్ ఓల్డ్ కొత్తగూడెం, బూడిదగడ్డ, కొత్తగూడెం

ఎయిడెడ్ ఎస్సి. హై స్కూల్, ఇల్లందు.

జడ్పీస్ స్కూల్, పాల్వంచ. ఎస్సీహెచ్ఎస్ ప్రకాష్ వాన కాలనీ మణుగూరు. ఎస్ ఎన్ ఎం జడ్ పి హై స్కూల్, కొర్రాజులగుట్ట, భద్రాచలం. జిల్లా కేంద్రంలో విద్యార్థుల సందేహాలను నివృత్తి కొరకు హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేశామని, ఏసీజిఈ ఎస్.

మాధవరావు - 8919279238,

సెక్షన్ క్లర్క్ -టీజేఎస్వి ప్రసాద్ -9701842606,

కే. నవీన్ - 9705547915

ఈ హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించి తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్,జిల్లా విద్యాధికారి అధికారి వెంకటేశ్వరాచారి, జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోళ్ల పై ప్రభుత్వం నిర్లక్ష్యం

### పేరుకే...సెంటర్లు...చాలా చోట్ల సాగని కొనుగోళ్లు...
### బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య



**వాయిస్ టుడే మే 25( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ పదేండ్ల బి ఆర్ ఎస్ పాలనలో రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటే , ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు అరిగోస పడుతున్నారని మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న ప్రభుత్వం ప్రత్నమయ చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు సన్న వడ్లు దొడ్డు ఒడ్లు అనే తేడా లేకుండా వెంటనే అన్ని వడ్లకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నీ తుస్సుమన్నాయని, కాంగ్రెస్ ప్రచారంలో 6 గ్యారంటీల్లో ఐదు అమలు చేసినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారని, జాబ్ క్యాలెండర్ పత్తా లేకుండా పోయిందని విమర్శించారు. ఉపాధ్యాయుల మీద లాఠీ ఛార్జ్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. సన్న బియ్యానికే మద్దతు ధర ఇస్తారట.. మన తెలంగాణాలో దొడ్డు బియ్యం ఎక్కువగా పండిస్తామని... పండించిన రైతుల పరిస్థితి ఎంటని ఆయన ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచిందని, మహిళా గ్రాడ్యుయేట్‌లు కూడా బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్నారన్నారు. మహిళా పథకం కింద నెలకు రూ. 2,500 ఇస్తాం అని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతు రుణమాఫీ ఆగస్టు 15 లాగా చేస్తామని సీఎం రేవంత్ దేవుళ్ళపై ఒట్టు పెట్టాలని దాని అమలు అనుమానస్పందంగా ఉందని తెలిపారు, వడ్ల కు బోనస్ పై సీఎం సహా కాంగ్రెస్ నేతలు పూటకో మాట మాట్లాడుతున్నారని అన్నారు. వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకోచ్చాక నిర్వాహకులు రావడంలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. వానకాలం వరి పంట చేతికొచ్చి రెండు నెలలు దాటినా.. ఇప్పటివరకు రాష్ట ప్రభుత్వం 32 శాతానికి మించి వడ్లను కొనలేదని ఎక్కడికక్కడ కల్లాల్లో, రోడ్ల పొంట. కొనుగోలు సెంటర్ల లో వడ్ల కుప్పలు పెరుకుపోతున్నాయనీ ఎండకు ఎండి వానకు తడిసి ఖరాబైతున్నాయని వడ్లను కాపాడుకునేందుకు రైతులు తిప్పలు పడుతున్నారని కుటుంబంతో కలిసి కుప్పల దగ్గరనే కాపలా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఏ కష్టం రాకుండా కేసీఆర్ చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలు 420 దొంగ హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ఒక హామీ సరిగ్గా అమలు చేయలేదని దాచారం కనకయ్య విమర్శించారు. ప్రశ్నించిన తప్పుడు కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని కేసులు మాకేం కొత్త కాదని ప్రజలకు రైతులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం పోరాటం చేస్తుందని హెచ్చరించారు. దొంగ దండాలు మట్టి మాఫియా అక్రమ భూధంధాలు చేసే టిఆర్ఎస్ నుంచి వెళ్లిపోయారని,నికార్సైన పార్టీ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ కు అండగా ఉన్నరాన్నారు.

## కాంగ్రెస్ ఎంఎల్ సి అభ్యర్థి తీన్మార్-మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి



**తొర్రూర్ మే 24 వాయిస్ టూడే:** పాలకుర్తి నియోజక వర్గం తొర్రూర్ మండల కేంద్రం లోని డోర్ టు డోర్ ప్రచారం లో వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ సి అభ్యర్థి,ప్రశ్నించే గొంతుక " తీన్మార్ మల్లన్న" కి బ్యాలెట్ పేపర్'లో సీరియల్ నెంబర్ 2 పై,మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి,అఖండ మెజారిటీ'తో,గెలిపించి,ఆశీర్వదించ గలరని ప్రతి పట్టభద్రుని కోరు చున్నారు.పాలకుర్తి నియోజక వర్గం.

## బైక్ దొంగ అరెస్ట్

### మూడు బైక్‌లు రికవరీ చేసిన పోలీసులు



**కరీంనగర్ మే 24(వాయిస్ టుడే):** కరీంనగర్ బైపాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆదిలాబాద్ జిల్లా నేరేడుగొండ గ్రామానికి చెందిన ప్రస్తుతం వేములవాడ లో ఉంటున్న భూక్యా కృష్ణ రాథోడ్ అనుమానాస్పదంగా వ్యవహరించాడని, తన వద్ద వున్న బైక్ పత్రాలు అడగగా పొంతనలేని సమాధానం చెప్పాడని, అతన్ని అదుపులోకి తీసుకుని విచారణలో అతడు బైక్ దొంగతనాలు చేస్తూ వాటిని వేరోచోట అమ్ముతూ వచ్చిన డబ్బుతో జల్సాలకు ఖర్చు చేస్తాడని తేలింది. నిందితుడిపైన 379 ఐపీసీ సెక్షన్ కింద పలు కేసులు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరచగా గౌరవ మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ వింధించగా కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు జైలుకు తరలించారు. నిందితుడిని పట్టుకొనుటలో కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఎస్సై స్వామి , హెడ్ కానిస్టేబుల్ హాసనొద్దీన్ , కానిస్టేబుల్ బషీరోద్దిన్ లను ఇన్స్పెక్టర్ సరిలాల్ అభినందించారు. నిందితుడి నుండి మూడు బైక్ లు రికవరీ చేశామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు. వాటి వివరాలు తిమ్మాపూర్ కి చెందిన కనకం రాజు యొక్క 40 వేల రూపాయల విలువగల టీవీఎస్ జూపిటర్ టీ ఎస్ 02 ఎఫ్ జి 3587 అల్కాపురి కాలనీ కి చెందిన తోడేటి కుమారస్వామి యొక్క 80 వేల రూపాయల విలువగల పల్సర్ 150 సీసీ బైక్ విద్యారణ్యపురి కాలనీ కి చెందిన బందె కార్తీక్ యొక్క 90 వేల రూపాయల విలువ గల పల్సర్ 220 సీసీ బైక్ లను స్వాధీన పరుచుకున్నామని తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 25 మే, 2024



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని మినిస్టర్స్ క్వాటర్స్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు జిల్లా ఆలేరు నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిది ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):** రామంతపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ కాలనీలో నివాసముంటున్న రమేశ్ అనే వ్యక్తి హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ చికిత్స నిమిత్తం 45 వేల రూపాయల ఎల్ ఓ సి ని ఇవ్వడం జరిగింది.వారు పేద కుటుంబం కావడంతో తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు కోరగా వారు వెంటనే స్పందించి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం సహాయనిధి నుండి ఎల్ ఓ సి మంజూరు చేయించారు.


## మానవత్వం చాటుకున్న విలేఖరి కుమారుడు మహమ్మద్ అమాన్



**జూబ్లీహిల్స్ మే 24( వాయిస్ టుడే)** జూబ్లీహిల్స్ పరిధి రిపోర్టర్ జమీల్ తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా బీదవారికి బిర్యానీ పొట్లలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా రిపోర్టర్ జమ్మి మాట్లాడుతూ జన్మదిన వేడుకలని అనవసరంగా డబ్బులు ఖర్చు చేసే బదులుగా ఈదవారికి సాయం చేసి ఒక పూట వాళ్ళ కడుపు నింపుతూ వాళ్ళు ఇచ్చే దీవెనలు పిల్లలకు మరింత భవిష్యత్తు నిస్తాయని తెలిపారు..ఇప్పటినుండి ప్రతి ఒక్కరు తమ పిల్లల పుట్టినరోజులు వేడుకల కు పేదవారికి అన్నదాన కార్యక్రమం చేసి సాయపడాలని ఒక సందేశాన్ని పంపారు.

## బిజెఎంసి మేయర్‌గా లత ప్రేమ్ గౌడ్ ప్రమాణ స్వీకారం

డిప్యూటీ మేయర్‌గా రాజేందర్ రెడ్డి.
మేయర్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**బండ్లగూడ జాగిర్,మే 24, (వాయిస్ టుడే ):-** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా లతా ప్రేమ్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.
గత కొంతకాలంగా బుర్ర మహేందర్ గౌడ్ పై కొనసాగుతున్న అవిశ్వాసం నెగ్గడంతో శుక్రవారం బీజేఎంసీ కార్యాలయంలో రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, బి జె ఎం సి కమిషనర్ శరత్ చంద్ర పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం పాడి పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి లతా ప్రేమ్ గౌడ్ ను పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన మేయర్ ను పూలమాల, శాలువాలతో సన్మానించి మిఠాయిలు.ఈ సందర్భంగా పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా పనిచేస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రజలకోసం ఎలాంటి పనులు చేయలేదని పేర్కొన్నారు.

## మెకానిక్ కుటుంబన్ని ఆపదలో ఆదుకోన్న తోటి మెకానిక్‌లు..




**వరంగల్ మే 24 (వాయిస్ టుడే):** వరంగల్ నగరం లోని కాశిబుగ్గ కు చెందిన జూపాక సంపత్ అనే మెకానిక్ భార్య అనారోగ్యంతో ఇటీవల యంజియంలో హాస్పిటల్ లో చేరగా శుక్రవారం నాడు తెలంగాణ టూ -విల్లర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు యం డి జాఫర్ ఆధ్వర్యంలో లో తోటి మెకానిక్ లు అందరూ కలిసి హాస్పిటల్ వెళ్లి మెకానిక్ సంపత్ భార్య ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు బాసటగా నిలుస్తామని వారికీ మనోధై ర్యాన్ని కల్పించారు. ఇందుకు గాను మెకానిక్ సంపత్ హాస్పిటల్ ఖర్చులకు గాను వారికీ 15000 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెకానిక్ లు ఏ.రాము, ఓ సంపత్, బి సందీప్ జి.దుర్గారావు, పి సుభాష్, ఉపేందర్, శివ, ఎండి సాదిక్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

# భార్యను విచక్షణరహితంగా హత్య చేసిన సైకో భర్త

**ప్రమాధకరంగా చిత్రించ్చేందుకు యత్నం**
**నిందితుడిని పోలీసులకు పట్టించిన స్నేహితుడు**
**బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో**
**ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన**

**కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మే 24):** భార్యను విచక్షణరహితంగా పొడిచి హత్య చేసిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. భార్యపై అనుమానం పెనుభూతంగా మారింది. పెండ్లైన నాటినుండే హింసించడం ప్రారంభించాడు. సైకోగా మారాడు. ఏకంగా అగ్నిసాక్షిగా పెండ్లి చేసుకున్న భార్యను కిరాతకంగా హతమార్చాడు. ఆపై ఆమె ప్రమాదవశాత్తు చనిపోయిందని నమ్మించేందుకు కుట్రపన్నాడు. అనంతరం తన స్నేహితుడి వద్దకు వెళ్లి విషయం చెప్పి, తాను కత్తితో పొడుచుకున్నాడు. అయితే అతని స్నేహితుడు 100 డయల్చేసి విషయాన్ని పోలీసులకు చెప్పగా పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. హత్యకు గురైన మహిళ తల్లిదండ్రులు తెలిపిన కథనం ప్రకారం... ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన నాగేంద్రభరద్వాజ్ (31), మధులత(29) దంపతులు. 2020 ఫిబ్రవరి 15న వివాహమైంది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి సాయిఅనురాగ్కాలనీలోని ఎంఎస్ఆర్ ప్లాజా, బి బ్లాక్ లోని 101 ఫ్లాజాలో



నివాసముంటున్నారు. వీరికి 17నెలల వయస్సున్న కొడుకు శ్రీజై ఉన్నాడు. ఇద్దరు హైటెక్ సిటీలోని వేర్వేరు చోట సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. అయితే పెండ్లి అయినప్పటి నుండే నాగేంద్రభరధ్వాజ్ ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండేది. భార్యను పుట్టింటికి వెళ్లకుండా, ఎవరితో మాట్లాడకుండా హింసించే వాడు. అదనపు కట్నంకోసం వేధించేవాడు. దీంతో దంపతుల మద్యన గొడవలు జరిగేవి. ఈ క్రమంలో శ్రీజై కాన్పు కోసం మధులత తనపుట్టింటికి వెళ్లగా కొడుకుపుట్టినప్పటికి కనీసం చూడడానికి వెళ్లలేదు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో పెద్దల సమక్షంలో పంచాయతి జరుగగా భార్యను మంచిగా చూసుకుంటానని చెప్పి కాపురానికి తీసుకొచ్చుకున్నాడు. అయినప్పటికి రాకపోగా భార్యపై వేధింపులు తీవ్రతరం చేశాడు..

**కిరాతకంగా హత్య....:** నిత్యం భార్యను చిత్రహింసలు, వేధింపులకు గురిచేస్తూ పైశాచిక ఆనందం పొందే నాగేంద్రభరద్వాజ్ ఈ నెల 4వ తేదీన ఉన్మాదిలా మారాడు. అర్ధరాత్రి 12:30 గంటల ప్రాంతంలో భార్యపై దాడిచేసి కత్తితో విచక్షణరహితంగా ఎక్కడపడితే అక్కడ పొడిచి చంపాడు. గొంతులోనూ కత్తిని దింపాడు. ఆపై ఆమె శరీరాన్ని ముక్కలుగా కోసేందుకు యత్నించి విఫలమయ్యాడు. కుడికాలు మోకాలికింద కట్చేసి కాలిని వేరు చేశారు. అంతటితో ఆగని నాగేంద్రభరద్వాజ్, మధులత ప్రమాదవశాత్తు మరణించినట్లు చిత్రీకరించేందుకు ఇంట్లో ఉన్న రెండు వంటగ్యాస్ సీలిండర్లను ఓపేన్చేసి గ్యాస్ లికయ్యేలా చేశాడు. ఆపై విద్యుత్స్వచ్ బోర్డులో రెండు వైర్లను పెట్టి షార్ట్సర్క్యూట్ జరిగేలా ఏర్పాటు చేశాడు. అనంతరం తన కొడుకును తీసుకుని ఇంట్లోంచి బయటకు వెళ్లాడు.

**పోలీసులకు పట్టించిన నిందితుడి స్నేహితుడు...**

అనంతరం నాగేంద్రభరద్వాజ్ నేరుగా చందానగర్లో నివాస ముంటున్న తన స్నేహితుడు శ్రీనివాసులు ఇంటికి వెళ్లాడు. జరిగిన విషయాన్ని అతనికి చెప్పి తాను కత్తితో చాతీలో పొడుచుకున్నాడు. వెంటనే శ్రీనివాసులు నాగేంద్రభరద్వాజ్ను సమీపంలోని ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించి డయల్ 100కు ఫోన్చేశాడు. విషయం తెలుసుకున్న బాచుపల్లి పోలీసులు నిందితుడిని6వ తేదీన అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. అయితే ఇప్పటి వరకు విషయాన్ని బయటకు పొక్కనీయ కుండా పోలీసులు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.


## బిజెపి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం

ముఖ్య అధితి మాజీ మంత్రి ఈటల రాజేందర్



**తొర్రూర్ మే 24 వాయిస్ టూడే:** తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రం లోని శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపం ఫంక్షన్ హాల్ లో,పాలకుర్తి నియోజక వర్గం స్థాయి,వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల ఎన్నికల సందర్భం గా పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న మాజీ మంత్రి బిజెపి నేత ఈటల రాజేందర్,ఈటల రాజేందర్ కామెంట్స్ ఆగస్టు 15 లోపల ఋణ మాఫీ చేయడం అసాధ్యమని తెలిపిన ఈటల,ఇంత తక్కువ కాలం లో ప్రజల చేత సత్కరింప బడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిది.ఆర్ఆర్ టాక్స్ పేరు తో తెలంగాణ లో వసూలు చేసి ఢిల్లీ కి తరలిస్తుందని సాక్షాత్ మోడీ,అమిత్ షా నే తెలియ చేశారు.తెలంగాణ లో నిరుద్యోగుల ను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని కి దక్కు తుందని,ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 4,000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటి కీ అమలు చేయ లేదు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ను మోసం చేశాయి.ఆరోగ్యశ్రీ బకాయిల ను చెల్లించ లేని పరిస్థితి లో కాంగ్రెస్ ప్రభుత్వం,ఆరోగ్యశ్రీ ద్వార వైద్యం చేయించు కోవాలని నిరు పేదలు ఆస్తుల అమ్మి వైద్యం,చేయించు కుంటున్నారు.నిరుపేదల కు వైద్యం ఖర్చులు పెట్ట లేని కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ ల కు వెయ్యిల కోట్ల రూపాయలు ఇస్తున్నారు.కార్యక్రమం లో మాజీ ఎంఎల్ ఎ భేతి సుభాష్ రెడ్డి,బిజెపి కార్య వర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి,పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, ప్రభారీ, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్,జిల్లా నాయకులు రంగు.రాములు, కొలుపుల.శంకర్, దొంగరి.మహేందర్, సుంకరనేని.కోటేశ్వర్, రచ్చకుమార్, సాయిని.ఝాన్సీ, బొచ్చు. సురేష్, వడ్లకొండ. రవి, బొమ్మనబోయిన.సుధాకర్, అలిపిరి.విబాబు,కస్తూరి. పులేందర్,కొండ.యాకన్న, గుండా.సురేష్, గట్టు. రాంబాబు, కె.యాకన్న, కిన్నెర.రాజకుమార్, సిరిపాటి.రాజేందర్, విశాల్, సత్తన్న, పైండ్ల.రాజేష్, గడల.శేఖర్, గట్ల.భరత్, కాగు.నవీన్, జలగం.రవి, గంధం.రాజు, పప్పుశెట్టి. సంతోష్, శివ, తదితరులు, పాల్గొన్నారు.

## వి4 హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ మే 24(వాయిస్ టుడే):** కరీంనగర్ పట్టణం తిరుమల నగర్ లో నూతనంగా నిర్మించిన హెూటల్ వి4 ను నేడు ప్రారంభించిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల కు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికిన హెూటల్ నిర్వహకులు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు, నగర మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు, తోట రాములు, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, కాసర్ల ఆనంద్, కచ్చు రవి, నాయకులు నక్క కృష్ణ, ఉప్పు సురేష్, మరియు హెూటల్ నిర్వాహకులు సర్దార్ ఇంద్రజిత్ సింగ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంద్రజిత్ సింగ్ మాట్లాడుతూ మా హెూటల్లో అన్ని ఆధునిక వసతులతో కూడిన ఏసీ మరియు నాన్ ఏసీ సూట్ రూములు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి




**తేది, 24-మే 24 వాయిస్ టూడే:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో మానుకోట జిల్లా కేంద్రం లోని స్థానిక గాదె రుక్మారెడ్డి ఉన్నత పాఠశాల లో నిర్వహించిన జిల్లా కార్య నిర్వాక వర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భం గా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ మాట్లాడుతూ., ప్రభుత్వం వెంటనే పిఆర్ సి ని ప్రకటించాలని,317 జిఓ బాధితుల కు న్యాయం చేసి వారి ని సొంత జిల్లాల కు వెళ్లే విధం గా చూడాలని,పెండింగ్ లో ఉన్నటు వంటి డిఎ ల ను విడుదల చేయాలని,పెండింగ్ లో ఉన్న పిఆర్ సి ఏరియర్స్ ను విడుదల చేయాలని,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో పని చేస్తున్నటు వంటి ఉపాధ్యాయినుల కు టైంస్కేల్ వర్తింప జేయాలని,మోడల్ స్కూల్ లో పని చేస్తున్నటు వంటి,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లించాలని అదే విధం గా అపరిష్కృతం గా ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల ను పరిష్కరించాలని ఈ సందర్భం గా ప్రభుత్వాన్ని కోరారు.అదే విధం గా గ్రాడ్యుయేట్ లు రాబోయే ఎంఎల్ సి ఎన్నికల లో తమ ఓటు హక్కు ను వినియోగించు కోవాలని కోరారు.కార్యక్రమం లో చిన్నగూడురు మండల అధ్యక్షులు,కొలిశెట్టి.నాగేశ్వరరావు,జిల్లా,బౌద్ధిక్,జంపాల.సోమయ్య,ఉపాధ్యాయులు, వంగేటి.సురేష్,రెడ్డి,పాల్గొన్నారు.

## డిడిలు కట్టిన గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలి

**గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్**



**తొర్రూర్ మే 24 వాయిస్ టూడే:** డిడి లు కట్టిన గొల్ల కురుమల అందరి కీ యూనిట్ మొత్తం నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రం లోని ప్రజా సంఘాల కార్యాలయం లో నిర్వహించిన, విలేకరుల సమావేశం లో అశోక్ మాట్లాడుతూ.,గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కై ప్రతిష్టాత్మకం గా ప్రవేశ పెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత పంపిణీ కోసం లబ్ధి దారుల వద్ద డబ్బులు లేకున్న గొర్రెల పంపిణీ జరుగు తుందని నమ్మకం తో అప్పులు తీసుకు వచ్చి డిడి లు కట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికి గొర్రెల పంపిణీ చేయకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందనుకుంటే నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడ నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం సరికాదని అన్నారు.ఎన్నికల మేనిఫెస్ట్ లో కూడా కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమల అందరికీ గొర్రెల పంపిణీ మూడు నెలల లో చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ పంపిణీ చేయ కుండ కాల యాపన చేస్తూ,కట్టిన డిడి డబ్బు లు తిరిగి వాపస్ ఇస్తామనడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటి కే రెండు సంవత్సరాలు గా వీడియో పెండింగ్ లో ఉన్న,తెచ్చిన అప్పుల కు మిక్కిలి కట్టడమే సరి పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గొల్ల కురుమలు డిడి కట్టడం కోసం అప్పులు తీసుకు వచ్చి డిడి లు కడితే తిరిగి డిడి కట్టిన డబ్బు లు వాపసు ఇవ్వడం గొల్ల కురుమల ను మోసం చేయడమే అవుతుందని,తిరిగి ఇవ్వడం మాను కొని గొల్ల కురుమ లబ్ధిదారులందరి కీ యూనిట్ మొత్తం1,75,000 రూపాయలు లబ్ధిదారుని కి నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల గత ప్రభుత్వం అవలంబించిన తీరు పై అనేక మార్లు కలెక్టరేట్ల ముట్టడి అసెంబ్లీ ముట్టడి లు చేసి కెసిఆర్ ప్రభుత్వ మెడ లు వంచి ఒక విడత పంపిణీ ని చేయించు కున్నామని,రెండవ విడత లో డిడి లు కట్టిన ప్రతి గొల్ల కురుమ లబ్ధిదారులందరి కీ నగదు బదిలీ చేయక పోతే ప్రస్తుత ప్రభుత్వం పై కూడ ఆందోళన పోరాటాలు నిర్వహించడాని కి వెనుకాడ బోమని ఈ సందర్భం గా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో సంఘం నాయకులు జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన.యకయ్య,జిల్లా నాయకులు జమ్మల శ్రీను,చేను రామకృష్ణ,సర్వీ నాగరాజు, మురళి, ఐలయ్య, వెంకన్న, చేరాలు, మహేందర్, సంతోష్, రాజు, వీరయ్య, తదితరులు, పాల్గొన్నారు

# రైతులకు బేడీలు వేసిన ఘనత బి.ఆర్.ఎస్ ది

**ఆ పార్టీ నేతలు రైతుల కష్టాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం.**

**కమిషన్ల కోసం కక్కుర్తి పడి కాళేశ్వరం నిర్మించిన బి.ఆర్.ఎస్ - పులి ఆంజనేయులు గౌడ్**




**కరీంనగర్ టౌన్, మే 24 ( వాయిస్ టుడే):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రైతన్నలు రుణమాఫీ పంట నష్టం ధాన్యం దోపిడీపై కేసీఆర్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ కల్లాల్లో కంటే రోడ్లపైనే ఒడిగాపులు కాసినారు. అప్పుడు హరీష్ రావు, కేటీఆర్ మొద్దు నిద్రలో ఉన్నారా అని ప్రశ్నిస్తున్నాము అన్నారు. వారి పాలనలో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పోయిలో పడినట్లు అయింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ఆరు నెలలు గడవక ముందే బిఆర్ఎస్ నేతలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నెల చట్టాలను వ్యతిరేకించే క్రమంలో చేపట్టిన ఆందోళన వల్ల 925 మంది రైతులు చనిపోయినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు దీరిన సందర్భంలో పండిన ప్రతి గింజను కొనడం జరుగుతుందని మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి చెందబోతున్నారని ముందే గ్రహించి మతిభ్రమించి బిఆర్ఎస్ నేతలు రైతుల సమస్యల పట్ల రాజకీయం చేస్తున్నారు.ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుంటే ఓర్వలేక బిజెపి, బిఆర్ఎస్ నేతలు అస్పష్టమైన విధానాలతో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన సమయంలో ధాన్యం కొనుగోలు చేపట్టకుండా గోదాములను ఎత్తివేసి, తూకంలో అవకతవకలు సృష్టించి మిల్లర్ల ద్వారా అందిన దగ్గరికి దోచుకొని ఎరువుల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వకుండా రైతన్నలను ఇబ్బందులు పెట్టింది వాస్తవం కాదా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కమిషన్ల కోసం కక్కుర్తి పడి తన ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మించామని చెప్పుకుంటున్న కాళేశ్వరం పూర్తిగా నిండకుండానే దెబ్బ తినడం వల్ల ఏర్పడిన నీటి కొరతతో నేడు ప్రజలు కష్టాలు పడుతున్నారు. రైతుల పట్ల పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ నిర్మించిన భారీ నీటి పారుదల ప్రాజెక్టులు ఎన్ని వరదలు వచ్చినా చెక్కుచెదరలేదు.ఇది కాంగ్రెస్ పారదర్శక పాలనకు నిదర్శనం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా కొలువుదీరిన మూడు నెలల్లోనే ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి నడిరోడ్డుపై నడిపించినప్పుడు జాతీయ మీడియా సంస్థల్లో ఆ వార్తలు ప్రచురితమైతే అప్పుడు హరీష్ రావు కేటీఆర్ ఎక్కడ పడుకున్నారు,కిషన్ రెడ్డి ఎందుకు స్పందించలేదు. నాడు వైయస్సార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క సంతకంతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఉచిత కరెంటు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు రైతులకు అందించిన సంక్షేమఫలాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, సిరికొండ శివప్రసాద్, జూపాక సుదర్శన్, చింతల ఎల్లా రెడ్డి, గాలి అనీల్ కుమార్, కొత్తూరి ప్రమీల, బత్తుల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సంవత్సరం పాటు ధరించేలా యూనిఫామ్స్ కుట్టించండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ మే 24(వాయిస్ టుడే):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ సంవత్సరం పాటు ధరించేలా మన్నికగా కుట్టించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో రుద్రమ మండల సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్వశక్తి మహిళలు కుడుతున్న యూనిఫామ్స్ ను పరిశీలించారు. మహిళలతో మాట్లాడారు. రోజుకు ఎన్ని డ్రెస్సులు కుడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. సంవత్సర కాలం పాటు విద్యార్థులు ధరించేలా డబుల్ స్టిచ్చింగ్ వేయాలని వారికి సూచించారు. మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీ వరకు యూనిఫామ్స్ రెడీ చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ స్టిచ్చింగ్ చేసి మన్నికగా సంవత్సరం కాలం పాటు ఆగేలా యూనిఫామ్స్ ఉండాలని పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన దారానికి సంబంధించిన ఖర్చులు తాను అందిస్తానని తెలిపారు. దీంతోపాటు క్లాత్ తీసుకువచ్చేందుకు అయ్యే రవాణా ఖర్చులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. యూనిఫామ్స్ లుక్ అదిరిపోయేలా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సూచనలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం మానకొండూర్ లోని మండల సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న యూనిఫామ్స్ క్లాత్ కటింగ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్లాత్ కటింగ్ సంబంధించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లాత్ వృధా కాకుండా జాగ్రత్తగా కటింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ శ్రీధర్, ఏపీఎంలు నిరంజన్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఓబిసి సర్టిఫికెట్ల రద్దు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆకుల రాజేందర్



**జమ్మికుంట మే 24(వాయిస్ టుడే):** దేశంలో ఎక్కడ లేని విధంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం కులాలకు జారీచేసిన ఓబీసీల ధ్రువీకరణ పత్రాలను కోర్టు రద్దు చేయడం పట్ల ఓబిసి మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జమ్మికుంటలోఆయన మాట్లాడుతూ 2010 సంవత్సరం లో పశ్చిమ బెంగాల్ లోని మమతా బెనర్జీ ప్రభుత్వం ముస్లింలకు ఓబీసీ సర్టిఫికెట్లు జారీ చేసిందని, దీంతో లక్షలాదిమంది ఓబీసీలకు తమకు అందాల్సిన ప్రయోజనాలు కోల్పోవాల్సి వస్తుందని, నిజమైన ఓబీసీలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఈ విషయంపై అనేక రోజులపాటు ప్రత్యేకంగా విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు 2010 నుండి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన ఓబిసి సర్టిఫికెట్లన్నీ క్యాన్సల్ చేసిందన్నారు. 2010 నుండి ముస్లింలకు జారీ చేసిన ఓబీసీ సర్టిఫికెట్లను మొత్తాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు సంచల తీర్పు ఇచ్చిందని, ఇది మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదన్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం ఓబీసీలపై ఉక్కు పాదం మోపుతూ, అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిందని , పైగా ముస్లింలకు ఓబిసి ధ్రువపత్రాలు అందించి అసలైన ఓబీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నేడు కోల్ కత్తా హైకోర్టు తీర్పుతో ఓబీసీలకు సరైన న్యాయం జరిగిందని, దేశంలో మమతా మెనర్జీ లా వ్యవహరించే ప్రభుత్వాలకు ఇది గుణపాఠం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రావుల వేణు, జిల్లా కోశాధికారి ప్రభాకర్, మండలాధ్యక్షులు గంట సంపత్ కుమార్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

## మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక క్వారీలను నిలిపివేయాలని మరియు అధికారులపై జరిమానా విధిస్తూ ఇచ్చిన ఎన్జిటి కోర్టు తీర్పు స్వాగతిస్తున్నం

**ఉత్తర్వులకు హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మరియు రైతులు ప్రజలు**



**జమ్మికుంట మే 24(వాయిస్ టుడే):** ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ని సమ్మిరెడ్డి విజ్ఞప్తి చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక రవాణా నిలుపుదల కోసం ప్రజాస్వామ్య పోరాటాలు చేసిన అనేకమంది రైతుల పైన యువకుల పైన అక్రమ కేసులు బనాయించి కరీంనగర్ మాజీ మంత్రి గంగుల కమలాకర్ అప్పటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మరియు అవినీతి అధికారులైన కొంత మంది పోలీసులు కలిసి నానా రకాలుగా రైతులను ప్రజలను వేధింపు చేసినారు ఎన్ని వేధింపుల గురించి చేసిన నిర్విరామంగా ఇసుక మాఫియా పై పోరాటం చేసిన సుధాకర్ గారిని సన్మానం చేయడం జరిగింది. గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు తీర్పు ప్రకారం అధికారులపై వెంటనే జరిమానా వసూలు చేసి నష్టపోయిన రైతులకు అందింపజేయాల్సిందిగా మరియు అప్పటి రైతుల పైన పెట్టిన అక్రమ కేసులపై విచారణ జరిపి వెంటనే తొలగించవలసిందిగా విజ్ఞప్తి చేసినారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఇక్కడి ఇసుక అక్రమ రవాణా దోపిడి పైన అక్రమ కాంట్రాక్టర్ విధానం పైన పూర్తి అవగాహన ఉంది గతంలో పలు సందర్భాలు హుజురాబాద్ కు వచ్చిన వేళల హామీ ఇవ్వడం జరిగింది కావున కాంట్రాక్టర్ల పైన ప్రభుత్వాధికారుల పైన ప్రభుత్వ ఆరోవర్ యాక్టును ఉపయోగించి అక్రమంగా ప్రభుత్వ ఖజానాకి గండి కొడుతు దోచుకున్న 1000 కోట్లను రికవరీ చేయవలసిందిగా మరియు చట్టపరమైన శాఖ పరమైన చర్యలు వెంటనే తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ మీడియా సమావేశంలో వారితోపాటు మానేరు పరిరక్షణ సమితి నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి, ఎండి సలీం, మైస మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో షాద్‌నగర్ యువకుడి మృతి

**వారం క్రితం... తల్లి స్వదేశానికి వచ్చిన రోజే మిస్సింగ్**
**సముద్రంలో శవంగా తేలిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్**



**షాద్‌నగర్, మే 24:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆస్ట్రేలియాలో అనుమానాస్పద స్థితిలో మరణించాడు. వారం రోజుల క్రితం కారు రిపేరు కోసం బయటకు వెళ్లిన వ్యక్తి.. సిడ్నీ సమీపంలోని సముద్రంలో శవమై తేలాడు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన దివంగత బీజేపీ నేత అరటి కృష్ణ యాదవ్-ఉషారాణిల దంపతుల ఏకైక కుమారుడు అరటి అరవింద్ యాదవ్. ఇంజనీరింగ్ పూర్తిచేసి ఉద్యోగరీత్యా ఆస్ట్రేలియాకు వెళ్లాడు. ఆ దేశంలో రోబో యంత్రాలు తయారుచేసే పరిశ్రమలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడ్డాడు. ఏడాదిన్నర క్రితం సిరివెన్నెల అనే యువతితో వివాహమైంది. అయితే, ఐదు రోజుల క్రితం అరవింద్ తన కారును రిపేర్ చేసుకుని వస్తానని భార్యకు చెప్పి ఇంట్లో నుంచి బయలు దేరాడు. ఒకరోజు గడిచినా ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన భార్య.. అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి గాలింపు మొదలుపెట్టారు. గురువారం సిడ్నీ సమీపంలో ఉన్న సముద్రంలో అరవింద్ యాదవ్(30) శవమై కనిపించాడు. పోలీసులు అరవింద్‌ది హత్యా? లేక ఆత్మహత్యా? అనే కోణంలో విచారణ చేపట్టారు. కాగా, కుమారుడిని చూసేందుకు అరవింద్ యాదవ్ తల్లి ఉషారాణి ఇటీవల సిడ్నీ వెళ్లింది. మూడు నెలల పాటు అక్కడే ఉండి గత శనివారమే షాద్‌నగర్‌కు చేరుకుంది. ఇంతలోనే కొడుకు మరణవార్త తెలియడంతో తీవ్ర విషాదంలో మునిగి పోయింది. అరవింద్ మృతి పట్ల కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ నాయకురాలు డీకే అరుణ విచారం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని షాద్‌నగర్ రప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని కిషన్‌రెడ్డి అక్కడి ప్రభుత్వానికి లేఖ రాశారు.

## కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ 27కు వాయిదా

బెయిల్ కోసం తాము పిటిషన్లు దాఖలు చేసినట్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2022 ఆగస్టు 17న సీబీఐ కేసు నమోదు చేసినప్పుడు కానీ, అదే నెల 22న ఈడీ కేసు నమోదుచేసినప్పుడుకానీ కవితను నిందితురాలుగాకానీ, అనుమానితురాలుగాకానీ పేర్కొనలేదని గుర్తుచేశారు. అయితే, ఇండోస్పిరిట్ సంస్థలో వాటా కోసం డబ్బు సమకూర్చాలని కవిత చెప్పడంతో శ్రీనివాసరావు అనే వ్యక్తి తనకు కోటి రూపాయలు ఇచ్చినట్లు అరుణ్‌పిళ్లై వాంగ్మూలం ఇచ్చారని, దాని ఆధారంగానే కవిత పేరు తెరమీదికొచ్చినట్లు చెప్పారు. ఆ తర్వాత అరుణ్‌పిళ్లై ఆ వాంగ్మూలాన్ని ఉపసంహరించుకున్నట్లు కోర్టు దృష్టికి తెచ్చారు. కవిత అరెస్టు విషయంలో ఈడీ నిబంధనలను ఉల్లంఘించినట్లు పేర్కొన్నారు. సీఆర్‌పీసీ సెక్షన్ 160 ప్రకారం విచారణ కోసం మహిళలను దర్యాప్తు సంస్థల కార్యాలయాలకు పిలవకూడదని, ఆ విషయాన్ని తాము గుర్తుచేసినా వినకుండా దిల్లీలోని కార్యాలయానికి పిలిపించి విచారించారని తెలిపారు. అయితే, కవిత తరఫు న్యాయవాది వాదనలు కొనసాగించడానికి కోర్టు సమయం లేకపోవడంతో న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణను సోమవారానికి వాయిదావేశారు. ఇదే కేసులో జూన్ 7వ తేదీకల్లా కవిత పాత్రపై ఛార్జిషీట్ దాఖలుచేయనున్నట్లు సీబీఐ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అలాగే బెయిల్ కోసం ఆమె దాఖలుచేసిన పిటిషన్‌పై తమ సమాధానాన్ని సోమవారానికల్లా దాఖలుచేస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో సీబీఐ, ఈడీ కేసుల్లో బెయిల్ కోసం కవిత దాఖలుచేసిన పిటిషన్లపై సోమ, మంగళవారాల్లో వాదనలు కొనసాగనున్నాయి. ఆ తర్వాత న్యాయమూర్తి తీర్పును వెలువరించే అవకాశం ఉంది.

## జూన్ 27 నుంచి ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

**జూలై 12న తొలి దశ సీట్ల కేటాయింపు**
**19 నుంచి రెండో దశ కౌన్సెలింగ్**
**3 దశల్లో కౌన్సెలింగ్.. షెడ్యూల్ విడుదల**
**జూలై 12న మొదటి దశ సీట్ల కేటాయింపు**
**జూలై 19 నుంచి రెండో దశ కౌన్సెలింగ్**
**మూడు దశల్లో కౌన్సెలింగ్ నిర్వహణ**
**షెడ్యూల్ విడుదల**



**హైదరాబాద్, మే 24:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ వెల్లడైంది. ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి మొత్తం మూడు దశల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు. ఈమేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అధ్యక్షతన శుక్రవారం సమావేశమైన అడ్మిషన్ కమిటీ నిర్ణయం తీసుకుంది. జూన్ 27వ తేదీ నుంచి ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభంకానుంది. మొదటి దశ కౌన్సెలింగ్‌లో భాగంగా జూన్ 27 నుంచి జూలై 5 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుని కౌన్సెలింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 29 నుంచి జూలై 6 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్, జూన్ 30 నుంచి జూలై 8 వరకు సీట్లకు సంబంధించిన వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. జూలై 12న మొదటి దశ సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు జూలై 12 నుంచి 16 వరకు ఫీజు చెల్లించడంతోపాటు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జూలై 19 నుంచి రెండో దశ కౌన్సెలింగ్ మొదలుకానుంది. ఈ దశలో జూలై 24న సీట్లను కేటాయించనున్నారు. జూలై 30 నుంచి తుది దశ కౌన్సెలింగ్ మొదలవుతుంది. ఈ దశలో ఆగస్టు 5న సీట్లను కేటాయిస్తారు. ఆ తర్వాత కూడా భర్తీ కాకుండా సీట్లు మిగిలితే వాటి భర్తీ కోసం ఆగస్టు 17న స్పాట్ అడ్మిషన్ ప్రక్రియను నిర్వహించనున్నారు.

## ఆర్టీసీ అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ

**పురుషులకు 100 ప్రత్యేక బస్సులు నడపాలని ప్రతిపాదనలు**

**జూన్‌లో కొత్తగా 125 'మెట్రో డీలక్స్'లు**

**హైదరాబాద్:** నేరుగా వచ్చే టికెట్ ఆదాయం తగ్గడంతో ఆర్థికంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) ప్రత్యక్ష రాబడి పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా నూతనంగా 125 'మెట్రో డీలక్స్' బస్సులు ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. వీటిలో మహిళలకు ఉచిత ప్రయాణం అందించే 'మహాలక్ష్మి' పథకం వర్తించదు. అదేవిధంగా పురుషుల కోసం ప్రత్యేకంగా 100కి పైగా బస్సులు నడిపేందుకు వచ్చిన ప్రతిపాదనల్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆర్టీసీకి గతంలో రోజూ టికెట్ల రూపంలో 16-17 కోట్ల వరకు ఆదాయం వచ్చేది. 'మహాలక్ష్మి' పథకం ప్రవేశపెట్టాక ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్) 64 నుంచి 90 శాతానికి చేరింది. కొన్ని డిపోల్లో 110 శాతం వరకు వెళుతోంది.

## కార్మికులను, నాయకులను అరెస్ట్ చేయడం అన్యాయం

**సిరిసిల్ల రూరల్, మే 24:** మరమగ్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేనేత జౌళి శాఖ కమిషనర్‌ను కలవడానికి వెళ్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ అన్నారు. మరమగ్గాల కార్మికులకు రావాల్సిన బతుకమ్మ చీరలకు సంబంధించి పది శాతం యారన్ సబ్సిడీ తగ్గించకుండా ఇవ్వాలని కమిషనర్‌ను కలవడానికి హైదరాబాద్‌కు వెళ్తున్న నాయకులు, కార్మికులను శుక్రవారం ఉదయం పోలీసులు ఆరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ అలుగు వర్షిణి సిరిసిల్ల మరమగ్గాల కార్మికులపై కక్ష సాధింపు ధోరణి కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం కార్మికులకు 2022-23 సబ్సిడీ అందించాలని, గతంలో మాదిరిగానే డబ్బులు చేనేత జౌళి శాఖకు విడుదల చేస్తే గతంలో మాదిరిగా కార్మికులకు ఇవ్వకుండా కమిషనర్ అలుగు వర్షిణి యారన్ మీద కాకుండా కార్మికులు తీసుకుంటున్న కూలీపై సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించడం వల్ల కార్మికుల కష్టార్జితం సంవత్సరానికి మూడు కోట్ల రూపాయలను కోల్పోతున్నారని అన్నారు. త్రిఫ్ట్ పథకానికి నేతన్న యాప్ పెట్టడం వల్ల కార్మికులు పొదుపు చేసిన డబ్బులు కూడా చాలా మంది కార్మికులకు వర్తించకుండా పోతుందన్నారు. ఐదు నెలల నుంచి కార్మికులకు పనిలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్న దశలో సబ్సిడీ డబ్బులు సక్రమంగా వస్తే కొంత అర్థిక ఇబ్బందులు తొలగిపోయేవని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మికులకు ఉపయోగపడే పథకాలను బోగస్ పథకాల కింద జమ చేయడం సరైంది కాదన్నారు. కార్మికులకు ఉపాధి కోసం ఉపయోగపడే పథకాల్లో మొత్తం స్కాంలను చిత్రీకరించి అన్ని పథకాలు బంద్ చేసి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను మూతపడే దిశగా కమిషనర్ విధానాలు కనబడుతున్నాయని అన్నారు. దీనిలో భాగంగానే కరెంట్ సబ్సిడీల కంటే 10 హెచ్‌పీ కంటే ఎక్కువ ఉంటే సబ్సిడీ తొలగించాని ఇండస్ట్రీ కింద పరిశ్రమలను పరిగణించాలని అదేశించడం జరిగిందన్నారు. బతుకమ్మ చీరల తయారీ బంద్ చేయించి యజమానులకు రావాల్సిన బకాయిలును కూడా ఆసాముల అకౌంట్‌లో వేయించేందుకు కమిషనర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసిందన్నారు. దీనిపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షించి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో పనిచేసిన కార్మికులందరికీ ఉపాధి కల్పించే విధంగా చూడడంతో పాటు యారన్ సబ్సిడీ కోత విధించకుండా పాత పద్ధతిలోనే కార్మికులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, అన్నల్‌దాస్ గణేష్, నక్క దేవదాస్, కంది మల్లేశం, స్వర్గం శేఖర్, కందుకూరి రమేష్, సందుపట్ల పోచమల్లు, కార్మికులు పాల్గొన్నారు.

**పవర్ లూమ్ కార్మికుల ధర్నా..:** తంగళ్ళపల్లి: కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తున్న "సీఐటీయూ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ పవర్‌లూమ్ కార్మికులు తంగళ్ళపల్లి మండలం బద్దనపల్లి టెక్స్‌టైల్ పార్కు ప్రధాన ద్వారం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పవర్ లూమ్ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ శుక్రవారం కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోసం హైదరాబాదులో నిర్వహించే ధర్నాకు తరలి వెళ్తున్న సిఐటియు నాయకులను పోలీసుల అరెస్ట్ చేశారన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వాయిస్ టుడే
జనగళం - జనహితం
హైదరాబాద్
ఆదివారం, 26 మే, 2024



# క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తా జంపన ప్రతాప్



**కంటోన్మెంట్,మే25 (వాయిస్ టుడే ప్రతినిధి):** అంతర్జాతీయ కరాటే పోటీలో గోల్డ్ మెడల్ విజేత సాయి కుమార్ ను అభినందించిన కాంగ్రెస్ నాయకుడు , బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ .మలేషియాలో జరిగిన 20వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో కంటోన్మెంట్ లో ని బాలంరాయి కి చెందిన సాయి కుమార్ మలేషియా క్రీడాకారున్ని ఓడించి, విజేతగా ప్రథమ స్థానం గెలిచి బంగారు పతకం సాధించడం భారతదేశానికి గర్వకారణం అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. ఈ పోటీలు మే 10 నుండి 12 వరకు మలేషి యాలో జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం గాయత్రి గార్డెన్ లో సాయి కుమార్ ను జంపన అభినందించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ... మార్షల్ ఆర్ట్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయి కి పెంచుతున్న క్రీడాకారులను తాను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ప్రభు గుప్త, మునిరాజ్ తో పాటు నాయకులు సతీష్ గుప్త, అజిత్ కళ్యాణ్, శ్రీకాంత్, వర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ...



**మక్తల్ మే 25 వాయిస్ టుడే ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మక్తల్ మండలం కర్ని ఉన్నత పాఠశాలలో మే 1 నుండి నిర్వహిస్తున్న ఖోఖో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం లో శిక్షణ పొందుతున్న 80 మంది బాలబాలికలలో, 40 మంది విద్యార్థులకు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పి ఈ టి, బి. గోపాలం ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాకారులకు 10 వేల విలువచేసే క్రీడా దుస్తులను ఈ నెల 25న అందజేసినట్లు, ఖో ఖో వేసవి క్రీడా శిక్షణ శిబిరం కోచ్, పి ఈ టి బి.రూప శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా బి .గోపాలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, బంగారు భవిష్యత్తు ఉంటుందని, ప్రతి విద్యార్థి ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని, కోచ్ బి.రూప ఖో ఖో కోచ్ అని, జాతీయస్థాయి క్రీడాకారిణి గా, ఆమె క్రీడల్లో మెరుగైన శిక్షణను, క్రీడా మెలకువలను నేర్పించి, జాతీయస్థాయి క్రీడలకు పంపగలరని ఈ సందర్భంగా ఆమెను బి.గోపాలం అభినందించారు. మిగతా విద్యార్థులకు కూడా రెండు మూడు రోజులలో క్రీడా దుస్తులను పంపిణీ చేస్తానని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీయుటకు ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఉపయోగపడుతుందని, తప్పకుండా బాలబాలికలకు మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలకు పంపుతానని బి .రూప తెలుపుతూ క్రీడా దుస్తులు అందజేసిన ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలముకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ ,పి ఈ టి బి. రూప, జిల్లా టెన్నికైట్ ప్రధాన కార్యదర్శి బి. దీప, కోశాధికారి డి .రాము పి ఈ టిలు రమేష్, అమ్రేష్, అనిత ,80 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

# అంజయ్యని ఘనంగా సన్మానించిన స్థానిక నాయకులు



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 25 2024 (వాయిస్ టుడే):** బెల్లంపల్లి పట్టణానికి చెందిన శాంభవి ఐ విజన్ సెంటర్ కంటి పరీక్ష నిపుణులు కే.అంజయ్యకు మాతృదేవోభవ, పితృ దేవోభవ సంస్థ వారి పంచమి వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాదులో మహనీయుల పురస్కారాల అవార్డు తీసుకున్నందుకు పట్టణంలో ముఖ్య నాయకులు అంజయ్యకి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ స్కూల్ హెడ్మాస్టర్ డి.పూలమ్మ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ రొడ్డ శారద,నవోదయ టీచర్ సజ్జనపు వెంకటస్వామి, మాజీ.ఎంపీటీసీ వెంకటలక్ష్మి, టౌన్ మహిళా ప్రెసిడెంట్ సరోజ మినుగు,దోమతి సంధ్య, 33 వార్డు కౌన్సిలర్ పోలు.ఉమాదేవి, అనుభవ వైద్యులు పోలు.శ్రీనివాస్ పాల్గొన్నారు.








# పెన్ మహోత్సవ్ 2024

## సికింద్రాబాద్ సిక్ విలేజ్ రాజరాజేశ్వర గార్డెన్‌లో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది.



సికింద్రాబాద్ సిక్ విలేజ్‌లో నీ రాజరాజేశ్వర గార్డెన్ లో పెన్ మహోత్సవ్ 2024 ను శనివారం రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ పెన్ మహోత్సవం ఎగ్జిబిషన్ మున్నూరు కాపు ఆధ్వర్యంలో నిర్వహించబడింది, ఈ ఎగ్జిబిషన్ రెండు రోజుల కొనసాగుతుందని, ఈ పెన్ మహోత్సవం ఎగ్జిబిషన్ జరపడం మొదటిసారి అని ఇంత గొప్పగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఎగ్జిబిషన్ నిర్వాహకులు తెలియపరిచారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిసారి ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు. ఎగ్జిబిషన్ కి ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని, చాలా సందడిగా ఉందని, పెద్ద ఎత్తున వీక్షకులు నాకట్టుకున్నదని ఈ ఎగ్జిబిషన్లో 150 వరకు అనేక రకాల స్టాల్స్ నేలకొల్పబడ్డాయి. ఈ కార్యక్రమం ముందుగా జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమై కళాకారుల చేత నృత్య ప్రదర్శనలు ప్రదర్శింప బడ్డాయి.

# ప్రజాధనంతో పార్కులు నిర్మించి నిర్వహణ మరిచిన అధికారులు

**అసాంఘిక కేంద్రాలుగా కేపీ హెచ్ బీ కాలనీ పార్కుల్లో యదేచ్ఛగా కార్యక్రమాలు....**

**అసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి**

**పార్కుల నిర్వహణ జిహెచ్ఎంసి చేపట్టాలని కాంగ్రెస్ నేతల పార్కుల సందర్శన....**



**కూకట్ పల్లిబీ మే 25(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పలు పార్కులను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల బృందం శనివారం పార్కులను సందర్శించి పరిశీలించారు. పార్కుల నిర్వహణ బాధ్యతలు జీహెచ్ఎంసి చేపట్టాలని, వివిధ ప్రాంతాల్లో పార్కుల్లో ఉన్న సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం పేరుతో హౌసింగ్ బోర్డ్ కాలనీలో అవసరాలు లేనప్పటికీ ఖాళీ స్థలాలను కమిషన్ల కోసం పార్కులను నిర్మించారని అన్నారు. నిర్మించిన పార్కుల నిర్వహణ జీహెచ్ఎంసి ఆధ్వర్యంలో జరగాలని కాగా ఇక్కడ మాత్రం బీఆర్ఎస్ నాయకులు పార్కులో తిష్టవేసి వాడుకుంటున్నారని ఆరోపించారు. అంతేగాక కేపీహెచ్బీ ఫ్లాట్స్ ప్రాంతంలో పార్కుల్లో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వీటిపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి అంటే ప్రజాధనంతో నిర్మించి పట్టించుకోకుండా ఉండడం కాదని, గత ప్రభుత్వ హయంలో పార్కుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు వేచించి టెండర్లు పిలిచి కమిషన్ల కోసం నిర్వహణ బాధ్యత మరిచి పోయార ని, వెంటనే జీహెచ్ఎంసి అధికారులు పార్కులను పరిశీలించి ప్రజా అవసరాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ విషయమై తాము జీహెచ్ఎంసి అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, 114 కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రాజు, మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, నాగమల్లేశ్వరరావు, బాబ్జి, నితీష్ కుమార్ గౌడ్, కిరణ్, సాయి తేజ గౌడ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు ప్రకటించాకే ఎన్నికలు నిర్వహించాలి



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 25 2024 (వాయిస్ టుడే):** బీసీ ఐక్యవేదిక తరపున బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకిరెడ్డి శంకర్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మండల ఎమ్మార్వోకి బీసీ సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీ ప్రజలకు బీసీ డిక్లరేషన్ పేరిట తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ప్రజలకు కుల గణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని పేర్కొనడం జరిగింది. దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేస్తామని ప్రకటించారు. దాన్ని మేము స్వాగతిస్తున్నాం. అయితే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. కావున బీసీ ఐక్యవేదిక తరపున మా స్థానిక నాయకత్వం ద్వారా ఎమ్మార్వో ద్వారా మేము ఈ ప్రభుత్వానికి తెలియజేయునది ఏమనగా ఈ రాష్ట్రంలో కులగణన చేసిన తర్వాత బీసీలకు స్థానిక సంస్థలలో ఎన్నికలలో రావాల్సిన ఆ వాటాను కేటాయించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాల్సిందిగా కోరడమైనది. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా కూడా బీసీలను రాజకీయంగా ఎదగకుండా చేయడంలో పాలక పార్టీలు నిమగ్నమై ఉన్నాయి. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం 27% రిజర్వేషన్లను స్థానికంగా అమలు చేస్తున్న ఇప్పుడు ఈడబ్ల్యూఎస్ పేరిట10% అగ్ర కులాలు ఉన్న పేద ప్రజలకు పంచడం వలన బీసీల యొక్క 27 శాతాన్ని గత ప్రభుత్వము 17 శాతానికి కుదించడం జరిగింది. దానికి వ్యతిరేకంగానే పోరాటం చేసిన పట్టించుకునే నాథుడే లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుకుంటున్నాం. మా స్థానిక బీసీలను రాజకీయంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరుకుంటున్నాం. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం గ్రామపంచాయతీలు 12751 ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లు 42 శాతం కేటాయించినట్టయితే మా బీసీ ప్రజలకు 5355 జనాభా దామాషా ప్రకారం రావాల్సిన ఉన్నది. కానీ వాళ్ళు ప్రకటించిన దాని ప్రకారం 2345 సీట్లు రావడం జరుగుతుంది.కావున బీసీ ప్రజలు రాజకీయంగా ఎదగడానికి అవకాశం లేకుండా పోతుంది. కావున బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలో కులగనన చేసి జనాభా లెక్కల ప్రకారం అక్కడ రిజర్వేషన్లను చేసి 75% ప్రజలందరికీ కల్పించడం జరుగుతుంది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము సీఎం రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతిగా వ్యవహరించి బీహార్ తరహాఇక్కడ కూడా బీసీ ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా కోరుకుంటున్నాం. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి నీరెటి రాజన్న,జిల్లా ఉపాధ్యక్షుడు దండ భూమయ్య, పెరిక సంఘం రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగతి కిరణ్ కుమార్, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రామగౌని అశోక్ గౌడ్, పెరిక సంఘం సీనియర్ నాయకులు కందుల రాజన్న , బెల్లంపల్లి మండల ప్రధాన కార్యదర్శి సందేల మల్లేష్, పెరిక సంఘం బెల్లంపల్లి మండల గౌరవ అధ్యక్షులు చింతం మొగిలి, బిసి ఐక్యవేదిక జైపూర్ మండల బాధ్యులు వేముల మల్లేష్,పెరిక సంఘం కోశాధికారి బాకం సుమన్, నాయకులు కే శ్రీనివాస్ గౌడ్ ,తొంగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరసన్నపేట లో నాభిశిలా వార్షికోత్సవంలో భాగంగా ఘనంగా బోనాల మహోత్సవం



**వాయిస్ టుడే మే 26 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో నాభి శిల ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా శనివారం గ్రామంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. డబ్బు చప్పులతో పోతురాజుల విన్యాసాలతో గ్రామంలో బోనాల మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు,ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామంలో నాభి శిలా ప్రథమ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు గ్రామదేవతలకు బోనాలు సమర్పించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, ఎంపిటిసి గోలి నరేందర్,నాయకులు రాంరెడ్డి, బాలరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,దేశాయ్, ఎల్లారెడ్డి, యువకులు, చిన్నారులు మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: ఎమ్మెల్యే అరికెపూడి



**శేరిలింగంపల్లిబీ మే 25(వాయిస్ టుడే):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ ఆదిత్య నగర్ కాలనీ లో గల జామె ఏ మజీద్ కబరస్తాన్, కవరేస్తాన్ ఈద్గా కమిటీ సభ్యులు రాబోయే బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం మూడు అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పర్వదినం సందర్భంగా స్థానికంగా స్థానికంగా ఈద్గాలో అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తామని, ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసుకోవడానికి వీలుగా అన్ని విదాల మౌళిక వసతులు కల్పిస్తూ, ప్రశాంత వాతావరణం కలిపిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని, బక్రీద్ పండుగను చక్కటి వాతావరణంలో చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు సయ్యద్ అహ్మద్, ఖాసీం, సలీం, షోయబ్, లుక్మన్, రషీద్, అంజద్, పూర్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మున్నూరు కాపు సభ సంపూర్ణ మద్దతు



**హైదరాబాద్, మే 25(వాయిస్ టుడే )**నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మునుగోడులో శనివారం జరిగిన సమావేశంలో కలిసి తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ప్రతినిధులు మహాసభ తరపున సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, కార్యదర్శి కొంతం సురేష్ బాబు, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, గడేకర్ల (గద్వాల్) సత్యనారాయణ, మహాసభ ప్రత్యేక ఆహ్వానితులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి విభాగపు ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టెల సుభాష్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ప్రజా సమస్యల పట్ల అప్పటి ప్రభుత్వానికి గల నిర్లక్ష్య వైఖరిని దుయ్యబట్టినందున తీన్మార్ మల్లన్నపై కక్షభూని అప్పటి ముఖ్యమంత్రి 56 అక్రమ కేసులను బనాయించి కొన్ని నెలల పాటు జైలు పాలు చేసిన ప్రభుత్వానికి తలవంచక ధైర్యంతో అక్రమ కేసులను ఎదుర్కొన్న ధైర్యశాలని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించి బీద ప్రజలు ముఖ్యంగా బిసీ, ఎస్సీ, ఎస్టీ , పీడిత, తాడిత, కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావి వర్గాల వాణిని విధాన సభలో వినిపించడానికి తీర్మాన్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

## నిరుపేదలు బస్తీలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### మూసాపేట కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్నుపాష

**కూకట్ పల్లిబీ మే 25(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ పరిధి ఆంజనేయ నగర్ కాలనీలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపం వద్ద శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాష ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా షుగర్, థైరాయిడ్, సాధారణ చికిత్సలు నిర్వహించారు. అదేవిధంగా అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చున్ను పాష మాట్లాడుతూ మూసాపేట పరిసర ప్రాంతాలలో ప్రతి వారం బస్తీలలో వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ ముస్సి , డాక్టర్ రజిత, ప్రవీణ్, శ్రీకాంత్ , రాకేష్ , సాయి, , కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్క పెంటయ్య, మోయిజ్, తూము సచిన్ కుమార్, టీంకు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుభవ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 25 2024 (వాయిస్ టుడే):** ఆర్ఎంపీ, పిఎంపి లపై టీఎస్ఎంసీ, ఎన్ఎంసీ అధికారులు జరుపుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ బెల్లంపల్లి పట్టణ అనుభవ వైద్యుల సంఘం పట్టణ అధ్యక్షులు పోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే వినోద్ కు వినతిపత్రం అందజేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆగిపోయిన ట్రైనింగ్ గురించి, పలు సమస్యలపై ఎమ్మెల్యేకి వివరించారు. ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వచ్చేనెల జూన్ 6 ఎలక్షన్ కోడ్ అయిపోయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అనుభవ వైద్యుల సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు సలహాదారులు అజీజ్, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ ఏవి రమణ చారి, సీనియర్ అనుభవవైద్యులు,ఎస్.బ్రహ్మానందం, లక్ష్మణ చారి వెంకన్న, బి.పోషం, నరసింహ చారి,ఖలీల్,హైమత్, యాకుబ్,సిహెచ్ శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, బానిష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రిషి కుమార్ ను సత్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి...



**మక్తల్ మే 25 వాయిస్ టుడే ప్రతినిధి:** గ్లోబల్ ఐకాన్ అవార్డ్ కు ఎంపికైన నిడుగుర్తి వాసి రిషి కుమార్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... అతి చిన్న వయసులో అత్యంత ప్రభావం చూపుతూ... సమాజంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రిషి కుమార్ ముదిరాజ్ మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేతలు కావలి తాయప్ప, వాకిటి శ్రీనివాస్, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు

**చేవెళ్ల..మే 25(వాయిస్ టుడే):** ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై చేవెళ్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. తన భూమిని కబ్జా చేశాడు అంటూ ఉప్పరపల్లికి చెందిన సామ దామోదర్ రెడ్డి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేశారు. తన తండ్రి పేరు పై నిర్మించిన సామ పర్మారెడ్డి కళ్యాణ మండపాన్ని కూల్చి వేశారని తన భూమిని కబ్జా చేశాడని పిర్యాదులో పేర్కొన్నారు. జీవన్ రెడ్డి అనుచరులు కూడా చంపుతామని బెదిరించినట్లు ఆరోపించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వర్గల్ మండలం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వర్గల్ సబ్ సెంటర్‌ను సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు



**వాయిస్ టుడే మే 26 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ):** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వర్గల్ సబ్ సెంటర్ ను సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా సేవలు లబ్ధిదారులను అందిస్తున్న విధానాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ సెంటర్లో ఇమినైజేషన్ జరుగుతున్న విధానాన్ని తనిఖీ చేసినారు ఎన్ .సీడీ (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) గురించి పేషెంట్లకు అందిస్తున్న సేవలు బీపీ షుగర్. కొలెస్ట్రాల్. గుండె సంబంధిత వ్యాధులు మూత్ర సంబంధిత వ్యాధులు అందిస్తున్న మందులు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి సరైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాస్ మరియు ఏవో కె రవీందర్ రెడ్డి వర్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హరిత సబ్ సెంటర్ ఏఎన్ఏం.తిరుపతమ్మ, ఆశ వర్కర్లు మంజుల.కనకలక్ష్మి.నవీన పాల్గొన్నారు.

## అన్వల్ ఉర్స్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న శ్రీ గణేష్



**కంటోన్మెంట్, మే 25 (వాయిస్ టుడే ప్రతినిధి)** కంటోన్మెంట్ నియోజకవర్గ వార్డ్ 3 కారా?నాలో శనివారం రోజున మైనారిటీ సోదరుల ఆధ్వర్యంలో అన్వల్ ఉర్సేఈ షరీఫ్ హజ్రత్ ఇలా మహబూబ్ ఖాద్రి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,,కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మైనారిటీ నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...


## యాదాద్రి క్షేత్రంలో భక్తుల రద్దీ.. దర్శనానికి 3 గంటల సమయం



**యాదగిరిగుట్ట:** వేసవి సెలవులు, వారాంతం కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. మెట్ల దారిలో రద్దీ నెలకొంది. స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులుదీరారు. తమ కోర్కెలు తీరాలని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి ఉచిత ప్రవేశ దర్శనానికి సుమారు 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి గంటన్నర సమయం పడుతోంది. ప్రసాద విక్రయ శాల, శ్రీసత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండ కింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల రద్దీ నెలకొంది.

## మానసిక వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి

### మైండ్ మ్యాటర్స్ సిఈఓ, ఎండి బోగే సత్యం




**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 25 2024 (వాయిస్ టుడే):** మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు సమీపంలో శనివారం స్థానిక మైండ్ మ్యాటర్స్ ,న్యూరో సైకియాట్రీ సెంటర్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక మానసిక వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి వర్మ, సాయి లక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ స్కిజోఫ్రేనియా దినోత్సవం పురస్కరించుకుని స్కిజోఫ్రేనియా అనే ఈ దీర్ఘకాలిక మానసిక వ్యాధి పై అవగాహన మరియు సంతకాల సేకరణ కార్య క్రమం చేపట్టడం జరిగిందన్నారు.ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడికి గురై అనేక వ్యాధులకు గురవుతున్నారని పేర్కొన్నారు.స్కిజోఫ్రేనియా వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం సంతకాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో రామ్ చెరువు వాకర్ అసోసియేషన్ సభ్యులతో పాటు ఆసుపత్రి యాజమాన్యం,సిబ్బంది పాల్గొన్నారు.

## బోడుప్పల్ 5వ డివిజన్లో అందమైన సీసీ రోడ్లు..!

### సుమారు 10 లక్షల నిధులతో ఫిష్ బిల్లింగ్ ప్రధాన రహదారి ప్యాచ్ వర్క్ పూర్తి..!



**వాయిస్ టుడే న్యూస్, మే 25 బోడుప్పల్ :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు, వాహనదారులకు రాబోయే వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫిష్ బిల్లింగ్ నుండి ఎన్ ఐ ఎన్ కాలనీ చౌరస్తా వరకు గల ప్రధాన రహదారి ప్యాచ్ వర్క్ లను పూర్తి చేశారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ నిత్యం అత్యంత రద్దీగా ఉండే ఫిష్ బిల్డింగ్ ప్రధాన రహదారిలో వచ్చే వర్షాకాలంలో ప్రజలకు అంతరాయం కలగకుండా మిగిలిన ప్యాచ్ వర్క్ లను సుమారు10 లక్షల నిధులతో పూర్తి చేసామని తెలిపారు.

## దుష్ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్ ని తిప్పి కొట్టాలి..!

### ఓటమిని జీర్ణించుకోలేకనే అసత్యాలు ప్రచారం చేస్తున్నారు..!

### మేడిపల్లి పీఎస్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు..!



**వాయిస్ టుడే న్యూస్, మే 25 మేడిపల్లి:** పట్టభద్రుల ఎన్నికలలో ఓటమిని జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు తనపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పట్టభద్రుల శాసన మండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం నాడు మేడిపల్లి పీఎస్ లో తనపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ఓటమి తప్పదని గ్రహించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీ రామారావు, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పీఏ తో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన మనో ధైర్యాన్ని దెబ్బ తీయడం ద్వారా తనను ఎదుర్కొలేరని బీఆర్ఎస్ పార్టీ నేతలకు హెచ్చరిక జారీచేశారు.కేటీ రామారావు నీతి మాలిన చర్యలను మాను కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు అంజన్న,రంగయ్య,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే : గడ్డం వినోద్



**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 25 2024 (వాయిస్ టుడే):** బెల్లంపల్లి పట్టణం బెల్లంపల్లి బస్తికి చెందిన బొల్లి ఓదెలు ఈ నెల 19వ తారీఖు రోజున ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మృతి చందడంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి
ఈ కార్యక్రమంలో ముక్త్యార్ సాబీర్, దాసరి సంజీవ్, సిద్ధం శెట్టి రాజమౌళి, దుర్గం మహేందర్, ఖలీల్, ఖదీర్, దుర్గ ప్రసాద్, రామిళ్ళ ప్రదీప్, వికాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు